పెన్ పవర్
తెలంగాణ రౌండప్



బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో.. కూల్చివేసిన తర్వాత ఇలా పనులు..

- కూల్చినవి మళ్ళీ..! మళ్లీ కట్టుకునేందుకు వెసులుబాటు..?
- 'ఎస్‌టిఎఫ్' టీమ్ ఉన్నా..! అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట ఏది..?
- దుండిగల్ టౌన్‌ప్లానింగ్‌లో కూల్చివేతలపై అనేక అనుమానాలు..
- పాక్షిక కూల్చివేతలతోనే చేతులు దులుపుకుంటున్న వైనంపై విమర్శలు..?
- కూల్చిన నిర్మాణాలు మళ్లీ ఎలా వెలుస్తున్నా
- స్టిల్ట్+5 భవనాలపై మొక్కుబడి చర్యలు.. మళ్ళీ నిర్మించినా చర్యల్లేవు.. బేరాలే..?
- అనుమతులు ఒకరకం.. నిర్మాణాలు మరోరకం.. అధికారుల నిఘా ఎక్కడ..?
- టౌన్‌ప్లానింగ్ అధికారులపై వస్తున్న వసూళ్ల ఆరోపణలపై విచారణేది..? వాటాదారులా..?
- కూల్చివేతల నుంచి అనుమతుల వరకు సమగ్ర ఆడిట్ చేయాలని ప్రజల డిమాండ్..

# కూల్చినవి కట్టుకోవాలంటే..!
# ఎవరికి ఎంత ఇవ్వాలి..?



- దుండిగల్‌లో 'సిఎంసి' కమిషనర్ ఆదేశాలు బుట్ట దాఖలు..!
- అక్రమ కట్టడాలే 'ఆదాయ వనరులా'..? అక్రమార్జనే లక్ష్యంగా విధులా..?

- దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ చర్యలపై తీవ్ర ఆరోపణలు..?
- కూల్చివేతలా..? 'మళ్లీ కట్టుకో'మనే సంకేతాలా..?
- అక్రమ కట్టడాల 'కూల్చివేతల' ముసుగులో కరప్షన్ దందా..?
- దుండిగల్ టౌన్‌ప్లానింగ్‌లో చర్యలా..? సెటిల్‌మెంట్లా..?

-4లో




తాజా టిఫిన్స్ పక్కన కూల్చేసిన తర్వాతే.. అద్దాలమేడ..



టెక్ మహీంద్రా ఎదురుగా కూల్చేసిన తర్వాత ఇలా.. పర్మిషన్ 2 అంతస్తులు.. అదనంగా 3 ఫ్లోర్‌లు..

- దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలో కూల్చేసిన నిర్మాణాలకు ఒప్పందం..?
- సిఫార్సుల మాటున టౌన్‌ప్లానింగ్ అధికారుల ఇల్లీగల్ దందా..?
- అలంకార ప్రాయంగా డిప్యూటీ కమిషనర్ విధులు.. దృష్టికి తీసుకెళ్ళినా మౌనం..!
- డి.పోచంపల్లి-బహుదూర్‌పల్లి-బౌరంపేట్‌లో కూల్చేసిన ప్రమాదకర కట్టడాలు మళ్ళీ పూర్తి..
- బాధ్యతలేని ఔట్ సోర్సింగ్ సిబ్బందిని చైన్‌మెన్‌లుగా నియామకం..
- ప్రమాదకర అక్రమ నిర్మాణాలే ధ్యేయం..! ముడుపులే లక్ష్యంగా విధులు..?

- అక్రమ నిర్మాణాలకు, నేతల సిఫార్సుల మాటున కొనసాగుతున్న రూ.లక్షల దందా..?
- బహుదూర్‌పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా కూల్చేసిన నిర్మాణానికి నామినేటెడ్ నేత..?
- నిరంజన్ కాలనీలో రెండు పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌కు ఆ నాయకుడే..
- గండిమైసమ్మ చౌరస్తాలోని అక్రమ కట్టడానికి నామినేటెడ్ పదవితో సిఫార్సు..?
- తాజా టిఫిన్స్ పక్కన కూల్చేసిన అక్రమ నిర్మాణానికి గెలుపెరుగని నేత సిఫార్సులే..?
- బహుదూర్‌పల్లి-డి.పోచంపల్లిలో భారీ అక్రమ షెడ్లకు లక్షల్లో ముడుపులు..
- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఆగష్టు 27న 5 అంతస్తుల నిర్మాణంలో చర్యలు..
- టౌన్‌ప్లానింగ్ అధికారులతో బేరం కుదుర్చుకుని దర్జా నిర్మాణం పూర్తి..

---

# షెడ్డు కోసం చెట్టు నరికారు..!
# ప్రజలను ప్రమాదంలో పెట్టారు..!

- విద్యుత్ తీగలపై కొమ్మలు పడటంతో భారీగా పేలుడు శబ్దం..
- పరుగులు తీసిన జనం.. భయాందోళనలో స్థానికులు..
- అధికారులకు సమాచారం లేకుండా.. విద్యుత్ తీగలు పట్టించుకోకుండా..!

- అక్రమమో.. సక్రమమో.. తెలియదు కానీ..! షెడ్డు నిర్మాణదారుడు తెచ్చిన తంటా..!
- అడ్డుగా ఉందని అతి తెలివి ప్రదర్శించి పచ్చని చెట్టు నరికివేత..
- విద్యుత్ తీగలపై కొమ్మలు పడటంతో ఒక్కసారిగా పేలుడు శబ్దం..
- పేలింది ట్రాన్స్‌ఫార్మర్.. అన్న భయంతో పరుగులు పెట్టిన పరిసర వాసులు..
- తృటిలో తప్పిన ప్రమాదం.. కాసేపు విద్యుత్ అంతరాయం..
- పాత పుట్టింగ్‌లపై కొత్త నిర్మాణం చేపట్టడంపై స్థానికుల అనుమానాలు..
- నిర్మాణదారుడిని బాచుపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం..?
- చెట్టు నరికేందుకు, షెడ్డు నిర్మాణానికి పర్మిషన్ ఉందా లేదా..? అన్నది సందేహం..?



-5 లో



## బండి భగీరథ్ కేసుపై హైకోర్టు కీలక ఆదేశాలు..
## మీడియా ప్రచారంపై మధ్యంతర ఆంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన వార్తలు, కథనాలు, వీడియోలను ప్రచురించడం, ప్రసారం చేయడం, సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంపై మధ్యంతర ఆంక్షలు విధించింది. భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించిన న్యాయస్థానం.. కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

-6 లో

# కూల్చినవి కట్టుకోవాలంటే..! ఎవరికి ఎంత ఇవ్వాలి..?

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాదాపూర్ గచ్చిబౌలి అంజయ్యనగర్ ప్రమాద ఘటనతో సిఎంసి టౌన్‌ప్లానింగ్ వ్యవస్థను కమిషనర్ అప్రమత్తం చేసినప్పటికీ..! ఆచరణలో అందుకు భిన్నంగా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కమిషనర్ సృజన ఐఏఎస్ ఆదేశాలు సర్కిల్ అధికారులు బుట్టదాఖలు చేశారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ అధికారుల చర్యల తీరు అధికారుల చేతివాటాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శలు గుప్పుమంటున్నాయి.. మరోవైపు సిఎంసి కమిషనర్ ఆదేశాలు అనుసరించారో..! బుట్టదాఖలు చేశారో సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే బండారం బయటపడుతుందని స్థానికులు అంటున్నారు.. ప్రమాదకర అక్రమ నిర్మాణాలకు రూ.లక్షల్లో బేరం కుదుర్చుకుని చర్యలు తీసుకోకుండా వదిలేసినవి కార్యాలయం చుట్టూ పదుల సంఖ్యలో ఉన్నాయని వార్తలు వచ్చినా..! కుక్కతోక వంకర వంకరే అన్న చందగా.. దున్నపోతు మీద వర్షం పడిన సామెతకు అద్దం పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పెట్టి రూ.లక్షలు దండుకుంటున్నారని సర్వత్రా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు..

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 8:**



పోలీస్ స్టేషన్ సమీపంలో 2 ఇంటి పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్..

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరుపై మరోసారి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు.. మరోవైపు అనుమతులు ఉన్నప్పటికీ నిబంధనలు ఉల్లంఘించి, భారీ నిర్మాణాలు వెలుస్తుండగా.. మరోవైపు ఫిర్యాదులు, వార్తా కథనాల అనంతరం చేపడుతున్న కూల్చివేతలు కూడా పాక్షిక చర్యలకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించకుండా స్లాబ్‌లకు రంధ్రాలు చేయడం, కొంత భాగం కూల్చడం వంటి చర్యలతో అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.. ఇలాంటి కూల్చివేతల అనంతరం అదే నిర్మాణాలు తిరిగి పూర్తవుతున్నాయనే ఆరోపణలు మరిన్ని అనుమానాలకు తావిస్తున్నాయి.. కూల్చినవి మళ్ళీ నిర్మించిన అక్రమ నిర్మాణాలు అనేకం ఉండటం ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.. దీంతో దుండిగల్ టౌన్‌ప్లానింగ్ చర్యలు నిజంగా అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకేనా..? లేక కేవలం రికార్డుల్లో 'చర్యలు తీసుకున్నాం' అని చూపించేందుకా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..



నర్సాపూర్ హైవేలో.. అధికారుల చేతివాటానికి చిహ్నం..?

దుండిగల్ టౌన్‌ప్లానింగ్‌లో ఆ ఔట్ సోర్సింగ్ సిబ్బందినే చైన్‌మెన్‌లుగా సుదీర్ఘకాలం కొనసాగటంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. అక్రమ నిర్మాణాల చర్యలు తీసుకోకుండా,

## వసూళ్ల ఆరోపణలపై విచారణేది..?

ఆరితేరిన వసూల్ రాజాలను టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొనసాగిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు తలెత్తుతున్నాయి.. అక్రమ నిర్మాణాలు, అనుమతుల మంజూరులోనూ, చైన్‌మెన్‌ల పాత్రపై కీలక ప్రశ్నలు లేవనెత్తుతోంది.. ఆ ఆరోపణలు వాస్తవమా..? కాదా..? అన్నది 'సిఎంసి' విజిలెన్స్ వ్యవస్థ విచారణతో తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.. అక్రమ కట్టడాలకు సహకరిస్తున్న అవినీతి అధికారులు, సిబ్బందిపై ఆరోపణలు వస్తున్నప్పటికీ..! సీఎంసీ ఉన్నతాధికారులు మౌనం వహించడం ప్రశ్నలు వస్తున్నాయి..




గండిమైసమ్మ చౌరస్తాలో పేకమేడలు.. ముడుపుల చిహ్నాలు..

## కూల్చినవి మళ్ళీ కడుతుంటే పర్యవేక్షణేది..?

గతంలో నోటీసులు ఇచ్చిన, సీజ్ చేసిన, పాక్షికంగా కూల్చివేసిన కొన్ని నిర్మాణాలు తిరిగి నిర్మాణం పూర్తవుతున్నాయని పత్రికల్లో వార్తా కథనాలతో 'డిప్యూటీ కమిషనర్', టౌన్‌ప్లానింగ్ 'ఏసిపి-టిపిఎస్'ల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోలేదంటే అర్థం..? బేరం కుదుర్చుకున్నారని భావించాలా..? ఒకసారి చర్యలు తీసుకున్న తర్వాత అదే నిర్మాణం మళ్ళీ ఎలా పూర్తవుతుంది..? నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమైన విషయం అధికారుల దృష్టికి రావడం లేదా..? వచ్చినా ఎందుకు ఆపడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. చైన్‌మెన్‌లను వసూళ్ళకు వదిలేసి, అధికారులు నిద్రావస్థలో ఉన్నారా..? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

## అక్రమ షెడ్లపై-నిర్మాణాలపై చర్యలేవి ఏసిపి శ్రీనివాస్..?

అదేవిధంగా దుండిగల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో సుమారు 1500 గజాల భారీ షెడ్ నిర్మాణం, గతంలో నిలిపివేసినప్పటికీ తిరిగి పనులు కొనసాగడంపై చర్చనీయాంశంగా మారింది.. నిర్మాణం నిలిపివేసిన నిబంధనలు ఇప్పుడు ఏమయ్యాయి..? కొత్తగా అనుమతులు పొందారా..? లేక అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించారా..? అందుకు అధికారులు పొందిన లాభం ఏమిటన్న ప్రశ్నలు వస్తున్నాయి.. డి.పోచంపల్లి గ్రామ పరిధిలో, స్థానిక చైన్‌మెన్ కనుసన్నల్లోనే విచ్చలవిడిగా వెలసిన అక్రమ షెడ్లపై చర్యలేవి..? సమాధానం ఉందా అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్.. కూల్చినవి నిర్మిస్తే చర్యలు ఉండవు..! రెసిడెన్షియల్ పర్మిషన్‌లతో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడాలు పట్టించుకోని దుండిగల్ టౌన్‌ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్, మీ విధులు ఎవరిని ఉద్ధరించడానికి సారు..? సిఫార్సులు అమలు చేయడానికా..? కరప్షన్ దందా కోసమా..? అన్న ప్రశ్నలు లేవనెత్తుతోంది..

## బౌరంపేట్ జీ+5లో శరవేగంగా పనులు..!

బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ సర్వే నెంబర్ 576లో కేవలం 120 గజాల స్థలంలో, ఎలాంటి అనుమతులు లేకుండా జీ+5 నిర్మాణం చేపట్టిన వ్యవహారం ఇందుకు ఉదాహరణగా స్థానికులు ప్రస్తావిస్తున్నారు.. గత ఆగష్టు 27న దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అట్టహాసంగా, బ్రేకర్లతో స్లాబ్‌ను పాక్షికంగా కూల్చివేశారు.. ఇంతలోనే ఓ తాజా మాజీ బీఆర్ఎస్ నేత ఫోన్ కాల్ సిఫార్సులు వచ్చిన వెంటనే, చర్యలు నిలిపివేయడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, ఉన్నపళంగా చర్యలు నిలిపివేసి, వెనుతిరిగడంపై, రూ.లక్షల్లో బేరం కుదరినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అయితే అసలు పూర్తిస్థాయి కూల్చివేత ఎందుకు చేపట్టలేదు..? పాక్షిక కూల్చివేతలు మళ్ళీ నిర్మించుకోమని సంకేతాలుగా భావించిన అక్రమ నిర్మాణ దారుడు బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో, శరవేగంగా పనులు చేసుకోవడానికి కారణంపై దుండిగల్ సర్కిల్-59 సిఎంసి డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకట మణికరణ్ సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు..

## ఎస్‌టిఎఫ్ ఉన్నా.. చర్యలు సున్నా..!

అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) ఏర్పాటు చేసినట్లు సిఎంసి కమిషనర్ సృజన ఐఏఎస్ ప్రకటించినప్పటికీ.. అమలుకు నోచుకోక దుండిగల్ సర్కిల్‌లో వందలాది ప్రమాదకరంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా.. చర్యలు లేకపోవడం గమనార్హం.. అనుమతులు లేకుండా భారీ షెడ్లు, అదనపు అంతస్తులు, అక్రమ సెల్లార్లు వెలుస్తుంటే.. ప్రత్యేక నిఘా బృందాలకు అవి ఎందుకు కనిపించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎస్‌టిఎఫ్ ఏర్పాటు ఉద్దేశం అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికా..? లేక ఈసాకుతో సెటిల్మెంట్‌ల వ్యవహారం చక్కబెట్టేందుకా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి..



సిఎంసి కమిషనర్ ఆదేశాలు బేఖాతర్.. ఈ ప్రమాదకర అక్రమ నిర్మాణం..



నిరంజన్ కాలనీలో 2 ఇంటి అనుమతులతో ఒకటే వ్యాపార సముదాయం..

## రెండు అనుమతులు.. నిర్మాణం మాత్రం ఒక్కటేనా..?

బహదూర్‌పల్లి గ్రామ పరిధి నిరంజన్ కాలనీలోని 2 ఇంటి పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.. అధికారిక వివరాలు(పర్మిషన్‌లు) ప్రకారం లావణ్య పేరుతో ప్లాట్ నంబర్-90, జనార్ధన్ రెడ్డి పేరుతో ప్లాట్ నెంబర్-91 వేరువేరుగా రెసిడెన్షియల్ భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరైనట్లు తెలుస్తోంది.. లావణ్య పేరుతో ఫైల్ నంబర్ 013564/DUND/00157/IABP/2025, పర్మిట్ నెంబర్ 0094/DUND/IABP/2025 కింద 30-08-2025న 235 గజాల ప్లాట్ నంబర్-90లో స్టిల్ట్ ఫర్ పార్కింగ్ + రెండు అంతస్తుల రెసిడెన్షియల్ భవనానికి అనుమతి మంజూరైంది.. అదే తేదీన జనార్ధన్ రెడ్డి పేరుతో ఫైల్ నెంబర్: 013555/DUND/00156/IABP/2025, పర్మిట్ నంబర్ 0095/DUND/IABP/ 2025 కింద 354 గజాల ప్లాట్ నంబర్-91లోనూ స్టిల్ట్ ఫర్ పార్కింగ్ + రెండు అంతస్తుల రెసిడెన్షియల్ భవనానికి అనుమతిఇచ్చినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి..అయితే వేర్వేరు ప్లాట్లకు, వేర్వేరు పేర్లపై మంజూరైన ఈ రెండు అనుమతులు కలిపి నిర్మాణం మాత్రం, ఒకే భారీ వ్యాపారాత్మక సముదాయంగా నిర్మాణం చేపట్టడం.. అదనంగా అక్రమ సెల్లార్ నిర్మాణంపై డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా.. బెల్లం కొట్టిన రాయిలా మౌనం వహించడం, తీవ్ర అనుమానాలకు తావిస్తోంది..

ప్రమాద ఘటనకు సంబంధించి ఊహాజనిత ఏఐ చిత్రం..



- అక్రమమో.. సక్రమమో.. తెలియదు కానీ..! షెడ్డు నిర్మాణ దారుడు తెచ్చిన తంటా..!
- అడ్డుగా ఉందని అతి తెలివి ప్రదర్శించి పచ్చని చెట్టు నరికివేత..
- విద్యుత్ తీగలపై కొమ్మలు పడటంతో ఒక్కసారిగా పేలుడు శబ్దం..
- పేలింది ట్రాన్స్‌ఫార్మర్.. అన్న భయంతో పరుగులు పెట్టిన పరిసర వాసులు..
- తృటిలో తప్పిన ప్రమాదం.. కాసేపు విద్యుత్ అంతరాయం..
- పాత పుట్టింగ్‌లపై కొత్త నిర్మాణం చేపట్టడంపై స్థానికుల అనుమానాలు..
- నిర్మాణదారుడిని బాచుపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం..?
- చెట్టు నరికేందుకు, షెడ్డు నిర్మాణానికి పర్మిషన్ ఉందా లేదా..? అన్నది సందేహం..?




# షెడ్డు కోసం చెట్టు నరికారు..! ప్రజలను ప్రమాదంలో పెట్టారు..!

- విద్యుత్ తీగలపై కొమ్మలు పడటంతో భారీగా పేలుడు శబ్దం..
- పరుగులు తీసిన జనం.. భయాందోళనలో స్థానికులు..
- అధికారులకు సమాచారం లేకుండా.. విద్యుత్ తీగలు పట్టించుకోకుండా..!

అక్రమ నిర్మాణాలైనా.. చెరువుల కబ్జాలైనా.. అధికారులకు తెలియకుండా సాధ్యపడదు.. చివరికి పచ్చని చెట్లు నరికేందుకైనా వెనకడుగు వేయరు.. అటవీశాఖ అనుమతి పొందాలన్న కనీస అవగాహన లేదు.. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్న ఆలోచనా లేదు.. ఎవరికి వారే తమ పలుకుబడిని వాడుకోవడం.. సర్వసాధారణం అయిపోయింది.. ఈ క్రమంలో సంబంధిత అధికారుల కఠిన చర్యలు లేకపోగా.. నాయకుల సిఫార్సులకు డూడూ బసవన్నల్లా తలూపుతూ ప్రజలను రిస్కులో పెడుతున్నారు.. మరోవైపు సంబంధిత షెడ్డు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని "వార్డు ఆఫీసర్" చెబుతున్నప్పటికీ..! ప్రశ్నించిన వారికి పర్మిషన్ కాపి ఇవ్వకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అసలు పర్మిషన్ ఉన్నది షెడ్డు నిర్మాణానికా..? లేక 15 ఏళ్ళ క్రితం నిర్మించారనే, ఆరోపణలు ఎదుర్కొంటున్న, పాత పిల్లర్‌లకు అనుమతి ఉందా..? నిర్మాణ అనుమతులు షెడ్డుకు ఇచ్చారా..? ఇంటి నిర్మాణానికి మంజూరు చేశారా..? అన్న ప్రశ్నలు లేవనెత్తుతోంది.. ఏదిఏమైనప్పటికీ సిఎంసి పరిధిలోని పలు సర్కిళ్ళలో అక్రమ నిర్మాణాల దందా అందరికీ తెలిసిందేనని, సర్వత్రా వ్యంగ్యారోపణలు వెల్లువెత్తుతున్నాయి..

**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 8:**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్-58 పరిధిలో ఓ షెడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉందంటూ చెట్టును నరికే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విద్యుత్ ప్రమాద ఘటన చోటుచేసుకుంది.. నిజాంపేట్ పరిధిలోని బాచుపల్లిలో కలకలం రేపిన ఈ ప్రమాద ఘటనలో పరిసర ప్రాంత వాసులు పరుగులు పెట్టగా.. స్థానికులు భయాందోళనతో కంపించి పోయారు.. అసలేం జరిగిందో స్థానికుల కథనం ప్రకారం.. దాదాపు 15 ఏళ్ళ క్రితం నిర్మించిన పాత పిల్లర్‌లపై కొత్తగా నిర్మిస్తున్న షెడ్డుకు, చెట్టు కొమ్మలు అడ్డుగా ఉన్నాయని, నిర్మాణాదారుని అత్యుత్సాహం ప్రజలను ప్రమాదపు అంచులవరకు తీసుకెళ్ళింది.. అటు అటవీశాఖ అధికారుల అనుమతి.. ఇటు విద్యుత్ శాఖ అధికారుల పర్మిషన్ లేకుండానే, పచ్చని చెట్టును నరికేసే క్రమంలో, చెటదటు కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో ఒక్కసారిగా పేలుడు శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.. మొదట్లో ఈ ధాటికి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ పేలిందేమో అని భావించారట.. సాధారణంగా విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలిన సందర్భంలోనూ ఇలాంటి పేలుడు శబ్దాలు వచే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.. పెద్ద శబ్దంతో పాటు మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు.. షెడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా చెట్టును తొలగించే సమయంలో, ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కొమ్మలు విద్యుత్ లైన్లపై పడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ కూడా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు..



షెడ్డు సమీపంలో దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..

## పాత పిల్లర్‌లపై కొత్తగా షెడ్డు నిర్మాణం ఏంటి..?

ఇదిలా ఉండగా, ఘటనకు కారణమైన షెడ్డు నిర్మాణంపై కూడా స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సుమారు పదిహేనేళ్ల క్రితం వేసిన పాత పిల్లర్‌లపై ప్రస్తుతం కొత్తగా నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఈ నిర్మాణానికి సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా..? పాత పిల్లర్‌లపై కొత్త నిర్మాణం చేపట్టేందుకు నిబంధనలు అనుమతి స్తున్నాయా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.. ఈ షెడ్డుకు మున్సిపల్ పర్మిషన్ ఎలా సాధ్యం..? దాదాపుగా ఇలాంటి కమర్షియల్ షెడ్లకు హెచ్ఎండిఏ నుండి పర్మిషన్ మంజూరు చేస్తారని సమాచారం.. మరి ఈ షెడ్డుకు ఏ తరహా అనుమతి ఉంది..? ఒకవేళ 15 ఏళ్ళ క్రితంనాటి పంచాయతీ పర్మిషన్‌తో, నిర్మించిన పాత పిల్లర్‌లపై షెడ్డును నిర్మిస్తున్నారా..? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వాల్సిందే..

## అనుమతులపై ఆరా..! పోలీసుల అదుపులో నిర్మాణ దారుడు..?

ఈ ప్రమాద ఘటన సమయంలో అటుగా వెళ్తున్న బాచుపల్లి ఎస్ఐ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించినట్లు స్థానికుల సమాచారం.. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆరా తీసినట్లు, నిర్మాణ దారుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.. అయితే దీనిపై అధికారికంగా పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.. మరోవైపు విద్యుత్ తీగలకు సమీపంలో చెట్లను తొలగించే సమయంలో సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇచ్చారా..? చెట్టు నరికేందుకు అవసరమైన అనుమతులు తీసుకున్నారా..? విద్యుత్ లైన్లకు సమీపంలో పనులు చేపట్టే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. ప్రమాదం జరిగిన తీరుపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

పచ్చని చెట్టును నరికిన నిర్మాణ దారుడు..





పాత పిల్లర్‌లపై కొత్తగా షెడ్డు నిర్మాణం..

# మహిళకు మద్యంలో మత్తు పదార్థం కలిపి తాగించి బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ చోరీ

హైదరాబాద్ పెన్ పవర్:

ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన మట్వాడ పోలీసులు -- రూ. 1.80 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ స్వాధీనం వరంగల్: మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళను మాయమాటలతో నమ్మించి, మద్యంలో మత్తు పదార్థం కలిపి తాగించి అపస్మారక స్థితికి చేర్చి, ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్‌ను చోరీ చేసిన కేసులో ముగ్గురు నిందితులను మట్వాడ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ. 1,80,000/- విలువైన బంగారు ఆభరణాలు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.



**ఘటన వివరాలు**

తేదీ 26.09.2026న ఎంజీఎం. ఆసుపత్రి నర్సింగ్ హాస్టల్ సమీపంలోని చెట్ల ప్రాంతానికి బాధితురాలిని నిందితులు మాయమాటలు చెప్పి రప్పించారు. అనంతరం ఆమెకు మద్యంలో మత్తు పదార్థం కలిపి తాగించారు. దీంతో బాధితురాలు అపస్మారక స్థితికి చేరుకుంది.

ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న నిందితులు బాధితురాలి వద్ద ఉన్న బంగారు పుస్తెలతాడు, బంగారు ఉంగరం, బంగారు చెవిదిద్దులు మరియు మొబైల్ ఫోన్‌ను. దొంగిలించి అక్కడి నుండి పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు మట్వాడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్. .537/2026 యు /ఎస్. 123, 318(4), 303(2) ఆర్ /డబ్ల్యూ. 3(5) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**దర్యాప్తు ఒ నిందితుల అరెస్ట్**

దర్యాప్తులో భాగంగా సాంకేతిక మరియు ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో అందిన సమాచారం మేరకు ములుగు రోడ్ జంక్షన్ వద్ద. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.

**అరెస్ట్ చేసిన నిందితులు**

పెండెల కిషన్ -- 1
పల్లె సాయి శివ -- 2
ఆకరపు శివకుమార్ లడ్డు -- 3

**నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు**

1.975 గ్రాముల. బంగారు ఉంగరం
2.200 గ్రాముల. బంగారు చెవిదిద్దులు
26.100 గ్రాముల. బంగారు పుస్తెలతాడు
2.420 గ్రాముల. రెండు పుస్తెలు
0.680 గ్రాముల. రెండు గుండ్లు
ఒక లావా. మొబైల్ ఫోన్

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్ విలువ సుమారు రూ. 1,80,000/- నిందితులను అరెస్ట్ చేసి, తదుపరి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**

తెలియని వ్యక్తుల మాటలు నమ్మి వారితో ఒంటరిగా వెళ్లడం, వారు అందించే ఆహారం లేదా పానీయాలను స్వీకరించడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి.

# సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ శుభారంభం




హైదరాబాద్ పెన్ పవర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి, మియాపూర్ రోడ్డులోని అమీన్‌పూర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ 40వ స్టోర్ కు శు భారంభం చేసింది. ఈ నూతన స్టోర్‌లో దసరా, దీపావళి ప్రత్యేక కలెక్షన్స్‌లో భాగంగా కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే సంప్రదాయ చీరెలు, పండగ అలంకరణ దుస్తులు, సరికొత్త డిజైన్స్ వంటి వైవిధ్యభరిత ఉత్పత్తులను సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నిర్వాహకులు ఒకేచోట విక్రయానికి అందుబాటులో ఉంచడం విశేషం. ప్రముఖ నటీమణి కుమారి వైష్ణవి చైతన్యబంగారం జ్యోతిని వెలిగించి, రిబ్బన్ కత్తిరించడం ద్వారా ఈ సరికొత్త స్టోర్ శుభారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున షాపింగ్‌ప్రియులు విచ్చేసి, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమారి వైష్ణవి చైతన్య మాట్లాడుతూ... బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తన చేతులమీదుగా శుభారంభం చేసుకోవడం ఆనందకర విషయం అన్నారు.

ముఖ్యంగా దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా కుటుంబసభ్యుల అభిరుచులను ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రాలు ఈ సరికొత్త స్టోర్‌లో అందుబాటులో ఉండటం విశేషమని ఆమె అన్నారు. ఈ సరికొత్త స్టోర్స్ శుభారంభం సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యాజమాన్యం వారు విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంత షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పొట్టి వెంకటేశ్వర్లు, ఛైర్‌పర్సన్ అండ్ హోల్-టైం డైరెక్టర్ విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంతంలో 40వ స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా, మరెంతో గర్వకారణంగా ఉంది. ఈ ప్రాంతంలో షాపింగ్‌ప్రియుల కుటుంబాల సమాఖ్య పెద్ద ఎత్తున ఉండటం, వారి పర్వదిన అవసరాలకు, వివాహ వేడుకలకు సరితూగే వస్త్రాలను మేము అందజేయడం సంతోషదాయకం"బి అన్నారు.

శ్రీ శీర్ణ రాజమౌళి, మేనేజింగ్ డైరెక్టర్ : "దసరా, దీపావళి పర్వదినాలకు, వివాహ వేడుకలకు, కుటుంబసభ్యుల అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభిరుచులకు అనువైన వస్త్ర ఉత్పత్తులను హాయిగొలిపేలా, అత్యంత సౌకర్యంతో అందజేయడమే మా లక్ష్యం" అన్నారు. శ్రీ తిరువీధుల ప్రసాదరావు, హోల్-టైం డైరెక్టర్ : బి"మీకు సంప్రదాయాన్ని ప్రతిబింబించే పట్టుచీరెలు కావాలన్నా, పండగ చీరెలు కావాలన్నా, క్యాజువల్ వేర్ కావాలన్నా, కుటుంబంలోని అన్నితరాల వారినీ మెప్పించే వెరైటీలు మా సరికొత్త స్టోర్‌లో ఉన్నాయి" అన్నారు. పవిత్ర దసరా, దీపావళి పర్వదినాలు, అదేవిధంగా వివాహాది శుభకార్యాల సందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ అందిస్తున్న ప్రత్యేక కలెక్షన్లు మహిళల కోసం: అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లికుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలు

పురుషుల కోసం అద్భుతమైన డిజైనర్ కుర్తాలు, సాంప్రదాయిక ఎత్నిక్ వస్త్రాలు, ఫార్మల్ సూట్స్, అధునాతన క్యాజువల్ స్టైల్స్

చిన్నారుల కోసం: ఆకర్షణీయమైన అందాల రంగుల్లో ఆకట్టుకునే ట్రెండీ ఫెస్టివల్ సూట్స్

సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారు బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డు, అమీన్‌పూర్ లో సరికొత్తగా ప్రారంభించిన 40వ స్టోర్ కు విచ్చేసి... దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభూతిని పొందవలసిందిగా, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవలసిందిగా... బాచుపల్లి, మియాపూర్, అమీన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన షాపింగ్‌ప్రియులకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష

హైదరాబాద్ పెన్ పవర్:

తేదీ 08/10/26 న వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో,శ్రీయుత గౌరవ వరంగల్ పోలీస్ కమీషనర్ శ్రీ శ్వేతా రెడ్డి ఐపీఎస్. , శ్రీ ఆర్. ప్రభాకర్ రావు అడిషనల్ డిసిపి మరియు శ్రీ టి. సత్యనారాయణ ఏసిపి పర్యవేక్షణ లో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టుబడిన (13) మంది వ్యక్తులను, గౌరవ మేజిస్ట్రేట్ శ్రీ. అంకేశ్వరపు కమలాకర్ థర్డ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియన్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు వరంగల్ ఎదుట హాజరు పరచగా, ఆర్ 1, మాలోత్.శ్రీను తండ్రి. దేవ్లా వయస్సు. 28 సంవత్సరాలు. గ్రామం. చెన్నారావుపేట లకు (02)రోజుల జైలు శిక్ష , ఆర్. 2, తీగల.అమర్నాథ్ తండ్రి రాఘవులు. వయస్సు. ,48 , గ్రామం. ఖిలా వరంగల్ లకు ( 02 )రోజుల జైలు శిక్ష విధించగా పరకాల సబ్ జైల్ కు పంపి, మిగతా (11) మంది వ్యక్తులకు 6,800/-రూపాయల జరిమానా విధించారు సర్,మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన (02)మంది వాహనదారులకు 600/- రూపాయల జరిమానా విధించారు కే సుజాత. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ పిఎస్ .

# గుర్తు తెలియని మృతదేహం




హైదరాబాద్ పెన్ పవర్:

క్రైమ్ నెంబర్. 122/2026 యు /ఎస్ 194 బి.ఎన్.ఎస్. ఆర్ పి ఎస్. వరంగల్. తేదీ 08-10-2026 అందాదా 09:00 గంటల కన్న ముందు సమయమున 64 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి కీ మీ. 375/ సి 5- సి 16 బి.డి. లైన్ వరంగల్-కాజీపేట రైల్వే స్టేషన్ ల మధ్య ఏదో గుర్తు తెలియని రైలు బండి నుండి పడడం వలన తల పగిలి చనిపోయినట్లుగా ఉన్నది. మృతుడు 5'5. ఎత్తు, ఎరుపు రంగు, నల్లనిడ తెల్లని తల వెంట్రుకలు కలిగి ఉండి గుర్తుపట్టుటకు ఎడమ ప్రక్క ప్రక్కటెముకల పై పుట్టుమచ్చ కలదు. మృతుడు బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు,గ్రీన్ కలర్ టీ షర్ట్, బ్రౌన్ కలర్ కట్ డ్రాయర్ ధరించి ఉన్నాడు (మృతుని వద్ద ఆధార్ కార్డు నెంబర్. 312952777084 ప్రసాద్ బీరేందర్ తండ్రి. ప్రసాద్ రాంజీ విలేజ్. భవాని నగర్ దిల్సుక్ నగర్, సరూర్నగర్ రంగారెడ్డి 500060) కలదు. మృతుని వద్దఎలాంటి విలువైన వస్తువులు,నగదు ఒ రైల్వే ప్రయాణపు టికెట్ గాని ఏమీ లేవు. మృతుని యొక్క శవాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీ నందు భద్రపరచడమైనది.ఇట్టి కేసును ఐఆర్పి. -వరంగల్ ఉత్తర్వుల ప్రకారం కె. భాస్కర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ - వరంగల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెల్ నెంబర్. 9440361941,8712658627.

# బండి భగీరథ్ కేసుపై హైకోర్టు కీలక ఆదేశాలు.. మీడియా ప్రచారంపై మధ్యంతర ఆంక్షలు

**అసలేం జరిగిందంటే..**

పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తు కొనసాగుతుండగానే తనపై మీడియాలో దుష్ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. మహిళ ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్, పోక్సో చట్టాల కింద కేసు నమోదైందని, దర్యాప్తు సమయంలో పోక్సో సెక్షన్లు మార్చారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో జూన్ 19న మధ్యంతర బెయిల్, జులై 9న రెగ్యులర్ బెయిల్ మంజూరైనట్లు కోర్టుకు వివరించారు.

దర్యాప్తు పూర్తికాకముందే కొన్ని మీడియా సంస్థలు, సామాజిక మాధ్యమాల్లో తనను దోషిగా చిత్రీకరిస్తున్నారని భగీరథ్ ఆరోపించారు. నిరాధారమైన ఆరోపణలతో పాటు కృత్రిమ మేధ సాయంతో రూపొందించిన మార్ఫింగ్ చిత్రాలను ప్రచారం చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ప్రచారం తన తండ్రి బండి సంజయ్ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగిస్తోందని తెలిపారు.

**గూగుల్, మెటా సహా పలు సంస్థలకు ఆదేశాలు**

గూగుల్, మెటా, ఎక్స్, యూట్యూబ్ సహా పలు మీడియా, డిజిటల్ సంస్థలను ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ, తెలంగాణ డీజీపీని కూడా ప్రతివాదులుగా పేర్కొన్నారు.

**ప్రచారంపై మధ్యంతర ఆంక్షలు**

పిటిషనర్ వాదనలు పరిశీలించిన హైకోర్టు.. కేసుకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచురించడం, ప్రసారం చేయడం, మళ్లీ షేర్ చేయడం లేదా ఫార్వార్డ్ చేయడంపై మధ్యంతర ఆంక్షలు విధించింది. ఈ వ్యవహారంపై వాస్తవ వివరాలతో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# షాద్ నగర్ పరిగి రోడ్డు పై ఆందోళకు దిగిన సైడుపల్లి రావులపల్లి గ్రామ రైతులు

**వికారాబాద్ పెన్ పవర్:** పరిగి మండలం సైద్‌పల్లి గ్రామ రైతులు షాద్‌నగర్--పరిగి ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. గ్రామంలోని పలు సర్వే నంబర్లకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లు జరగకుండా రెవెన్యూ అధికారులు హోల్డ్‌లో పెట్టారని పలువురు గ్రామ రైతులు ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం తమ భూములను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే ప్రాజెక్టుకు భూములు ఇచ్చే విషయంలో అభ్యంతరం లేదని తెలిపారు. కానీ మిగిలిన భూములను అవసరాల మేరకు విక్రయించుకోవడానికి కూడా రిజిస్ట్రేషన్లు జరగకుండా హోల్డ్‌లో పెట్టడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

తమ పిల్లల వివాహాలు, ఇతర అత్యవసర అవసరాల కోసం భూములను విక్రయించాల్సి వచ్చినా రిజిస్ట్రేషన్లు జరగకుండా, స్లాట్ బుక్ కాకుండా అధికారులు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. స్లాట్ బుక్ అయిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆటంకాలు కల్పించడం సరికాదని వారు పేర్కొన్నారు.

గ్రామసభ నిర్వహించకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూములను తీసుకునే ప్రయత్నం జరుగుతోందని రైతులు ఆరోపించారు. ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి గ్రామసభ నిర్వహించలేదని, భూసేకరణకు సంబంధించి తమకు ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వలేదని తెలిపారు.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం గ్రామ రైతులందరి అంగీకారంతో భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే మిగిలిన భూముల రిజిస్ట్రేషన్లపై విధించిన ఆంక్షలను తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. రోడ్డెక్కి నిరసన చేస్తున్న రైతులను సముదాయించి నిలిచిపోయిన ట్రాఫిక్ ని క్లియర్ చేసి పంపించారు.

# నల్లగొండ నాగార్జున కళాశాల మైదానంలో బీఆరెస్ నేతల పర్యటన

**నల్లగొండ జిల్లా పెన్ పవర్:** గురువారం ఉదయం నాగార్జున కళాశాల మైదానంలో బీఆరెస్ నేతల రాకతో పొద్దుపొద్దున్నే సందడిగా, ఆత్మీయంగా మారింది. నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆరెస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మాజీ నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో పాటు నగర కార్పొరేటర్లు, పార్టీ నేతలు, పలువురు ప్రముఖులు నాగార్జున కళాశాల మైదానంలో పర్యటించారు. మైదానంలో ఉన్న వాకర్స్, మిత్రులు, శ్రేయోభిలాషుల్లో వారికీ ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అంతా ఓట్లు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేసారు. వచ్చే ఎన్నికల్లో పట్టభద్రుల గొంతుకగా నిలిచే బీఆరెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. మైదానం అంటే కేవలం వ్యాయామం చేసే ప్రదేశం కాదంటూ ఆత్మీయతలు కలిసే వేదికగా స్నేహాలు బలపడే ప్రదేశంగా ఎన్జీ కాలేజ్ మైదానం ఉండడం ఎంతో సంతోషమన్నారు. నాగార్జున కళాశాల వాకర్స్ అసోసియేషన్ తరఫున ఈ సందర్భంగా బీఆరెస్ నేతలను ఘనంగా సన్మానిస్తూ, స్వాగతం పలికారు.

## తెలంగాణ ఓటర్ల జాబితా:

## 71.23 లక్షల మందిని చేర్చేందుకు ఆమోదం

**హైదరాబాద్, అక్టోబరు 8, పెన్ పవర్:** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా, తుది జాబితాలో చేర్చేందుకు 71.23 లక్షల మందిని అర్హులుగా గుర్తించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 7వ తేదీ నాటికి నోటీసులపై విచారణ పూర్తి చేసి, వీరి పేర్లు చేర్చేందుకు ఆమోదం తెలిపినట్టు చెప్పారు.ఓటర్ల జాబితాలోని రికార్డులలో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక కారణాల రీత్యా మొత్తం 92.88 లక్షల నోటీసులు జారీ చేయగా, అందులో 91.92 లక్షల నోటీసులను ఓటర్లకు అందజేశారు. అక్టోబర్ 7వ తేదీతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసింది. ఈ అభ్యంతరాలను నవంబర్ 5వ తేదీలోగా పరిష్కరించి, నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఆగస్టు 17న ఎన్నికల సంఘం ఇంటింటి సర్వే అనంతరం విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 73.39 లక్షల మందిని మరణించిన, చిరునామా మారిన లేదా నకిలీ ఓటర్లుగా గుర్తించారు. సుమారు 57.46 లక్షల మంది శాశ్వతంగా చిరునామా మార్చుకోగా, 9.22 లక్షల మంది మరణించినట్లు, మరో 6.70 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు నమోదు చేసుకున్నట్లు వెల్లడైంది.ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒకే ఇంటి నంబర్‌పై 15 లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు ఉన్న కేసులను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పునఃపరిశీలన (రీ-వెరిఫికేషన్) చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని బీజేపీ కోరింది. తమ డేటా విశ్లేషణలో ఇలాంటి ఓట్లు సుమారు 1.63 లక్షల వరకు ఉన్నట్లు గుర్తించామని, వీటిని బూత్ స్థాయి అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆ పార్టీ విజ్ఞప్తి చేసింది.

# మగపిల్లల్ని వదలట్లేదు....

**హైదరాబాద్, అక్టోబరు 8, పెన్ పవర్:** తెలంగాణలో బాలురపై లైంగిక వేధింపుల కేసులు తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలో వెలుగులోకి వస్తున్నాయి. 2026 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 62 మంది బాలురు పోక్సో కేసుల్లో బాధితులుగానమోదైనట్లు లెక్కల ద్వారా తెలుస్తోంది. గతేడాది నమోదైన 61 కేసులను కేవలం 9 నెలల్లోనే ఈ సంఖ్య దాటినట్లు సమాచారం. తెలంగాణ పోలీసుల మహిళా భద్రతా విభాగం వెల్లడించిన గణాంకాలు ఈవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పిల్లలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన పోక్సో చట్టం కింద 2024 నుంచి 2026 సెప్టెంబర్ వరకు తెలంగాణలో మొత్తం 127 మందిబాలురు బాధితులుగా నమోదైనట్లు వెల్లడైంది. 2024లో కేవలం నలుగురు బాలురే బాధితులుగా నమోదవగా.. 2025లో ఆ సంఖ్య ఒక్కసారిగా 61కి పెరిగింది. 2026లో సెప్టెంబర్ నాటికే మరో62 మంది బాలుర కేసులు నమోదయ్యాయి.అయితే కేసుల సంఖ్య పెరగడాన్ని లైంగిక దాడులు అదే స్థాయిలో పెరిగినట్లు నేరుగా అర్థం చేసుకోకూడదని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడం, బాధితులను గుర్తించడం, బాధిత కుటుంబాలు పోలీసులను ఆశ్రయించడం వంటి కారణాలతో గతంలో వెలుగులోకి రాని ఘటనలు ఇప్పుడు రికార్డుల్లోకి వస్తుండొచ్చని వివరిస్తున్నారు. 2025లో నమోదైన 61 మంది బాల బాధితుల్లో హైదరాబాద్‌లోనే 24 మంది ఉన్నారు. ఖమ్మంలో 13 కేసులు నమోదు అయ్యాయి. 2026 తొలి 9 నెలల్లో మహబూబాబాద్‌జిల్లాలో అత్యధికంగా 9 మంది బాలురు బాధితులుగా నమోదయ్యారు.మీర్‌చౌక్, శంషాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఏడుగురు చొప్పున బాధితులు నమోదైనట్లు తెలంగాణ పోలీసుల మహిళాభద్రతా విభాగం వెల్లడించింది. గచ్చిబౌలి, హైదరాబాద్, కరీంనగర్, నిర్మల్, వరంగల్ ప్రాంతాల్లో మూడేసి కేసులు నమోదైనట్లు పేర్కొంది. బాలురపై లైంగిక వేధింపులు జరిగినప్పటికీ అనేక సందర్భాల్లో అవిబయటకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. కుటుంబం పరువు పోతుందని.. ఇలాంటి ఘటనలు బయటికి చెబితే సమాజం ఏమనుకుంటుందనే భయం.. అవమానాలు వంటి కారణాలతో కొందరుతల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారని పేర్కొంటున్నారు.మరోవైపు.. తమకు ఎదురైన భయానక అనుభవాన్ని తమ తల్లిదండ్రులకు కూడా చెప్పేందుకు పలువురు బాలురుభయపడే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. ముఖ్యంగా నిందితుడు తమకు తెలిసిన వ్యక్తి అయినప్పుడు బాలుడు విషయాన్ని చెప్పడానికి మరింత ఇబ్బంది పడే అవకాశం ఉందని పోలీస్‌అధికారులు చెబుతున్నారు. తాజాగా నమోదైన రెండు కేసుల్లోనూ బాధిత పిల్లలు తల్లిదండ్రులకు విషయం చెప్పడంతోనే ఘటనలు వెలుగులోకి వచ్చాయి.చందానగర్‌కు చెందిన 4 ఏళ్ల బాలుడిపై అతనుచదువుతున్న పాఠశాలలో పనిచేసే సెక్యూరిటీ గార్డు లైంగిక దాడికి పాల్పడిన ఘటన 2024 ఫిబ్రవరిలో జరిగింది. నల్లగండ్లలోని పాఠశాలలో పనిచేసే 30 ఏళ్ల సెక్యూరిటీ గార్డు.. బాలుడిని ఆడియో,విజువల్ గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత బాలుడు జరిగిన విషయాన్ని తండ్రికి చెప్పడంతో విషయం పోలీసుల దృష్టికి వచ్చింది. కేసును విచారించిన ప్రత్యేకపోక్సో కోర్టు ఈ ఏడాది జూలైలో నిందితుడిని దోషిగా తేల్చింది. అతడికి 5 ఏళ్ల జైలు శిక్ష విధించడంతో పాటు బాధిత బాలుడికి రూ.1 లక్ష పరిహారం అందించాలని ఆదేశించింది.మరో ఘటనలో 10 ఏళ్లబాలుడిపై అతడి పొరుగింట్లో ఉండే బంధువు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. 2023 డిసెంబర్‌లో కామాటిపుర పోలీసులు కేసు నమోదు చేశారు. 29 ఏళ్ల నిందితుడు టీవీ చూపిస్తానంటూబాలుడిని తన ఇంటికి పిలిచి లైంగిక దాడికి పాల్పడినట్లు కేసు నమోదైంది. ఈ విషయం ఎవరికైనా చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బాలుడిని బెదిరించినట్లు అధికారులు తెలిపారు. దీంతోకొంతకాలం బాలుడు మౌనంగా ఉన్నాడు. చివరకు నొప్పి, రక్తస్రావం రావడంతో జరిగిన విషయాన్ని తండ్రికి చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.ఈ కేసులో ప్రత్యేక పోక్సో కోర్టు ఈఏడాది ఏప్రిల్‌లో నిందితుడిని దోషిగా నిర్ధారించి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. బాధిత బాలుడి తక్షణ అవసరాలు, వైద్యం, విద్య కోసం రూ.75 వేల పరిహారం అందించాలని సిఫార్సు చేసింది.తెలంగాణలో బాలురపై లైంగిక నేరాలకు సంబంధించి నమోదైన గణాంకాలు సమస్యలో ఒక భాగాన్ని మాత్రమే చూపిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. పోలీసుల వరకు చేరని ఘటనలు కూడా ఉండేఅవకాశం ఉందని పేర్కొంటున్నారు. పిల్లలు భయంతో, కుటుంబ సభ్యులు సామాజిక ఒత్తిళ్ల కారణంగా మౌనం పాటిస్తే నేరాలు అధికారిక రికార్డుల్లోకి ఎక్కవని చెబుతున్నారు.అందుకే బాలల ప్రవర్తనలోఆకస్మిక మార్పులు కనిపించినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని.. పిల్లలు చెప్పే విషయాలను నిర్లక్ష్యం చేయకుండా వారి మాటలను నమ్మి స్పందించాలని అధికారులు సూచిస్తున్నారు.ముఖ్యంగా తమకు తెలిసిన వ్యక్తుల నుంచే ప్రమాదం ఎదురయ్యే అవకాశాన్ని కూడా విస్మరించకూడదని చెబుతున్నారు. 2026లో కేవలం 9 నెలల్లోనే 62 మంది బాలురు పోక్సో కేసుల్లో బాధితులుగానమోదవడం.. బాలుర భద్రత, అవగాహన, ఫిర్యాదు వ్యవస్థలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని మరోసారి ముందుకు తెచ్చింది.

# సీఎం రేవంత్ కోరినట్లుగా రూ.1100 కోట్లతో భారీ గుడి



**హైదరాబాద్ పెన్ పవర్:** జబ్బున పడితే సరైన వైద్యం చేసేందుకు సర్కారు దవాఖానాలు సరిగా ఉండవు. మంచిగా చదువు చెప్పే ఇస్కూళ్లు.. కాలేజీలు ఉండవు. కానీ.. దేవుడి పేరుతో వందలాది కోట్లు ఖర్చు పెట్టి గుళ్లు నిర్మించే తీరు పాలకల్లో పెరుగుతోంది. కారణం ఏమైనా కానీ.. గుళ్ల పేరుతో చేస్తున్న ఖర్చుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏపీలోని తిరుమల శ్రీవారి టెంపుల్ కు మించి.. యాదాద్రిలో తాను గుడి కడతానని చెప్పి మరీ.. వందలాది కోట్లు ఖర్చు చేసి.. యాదాద్రిని అప్పటి కేసీఆర్ సర్కారు డెవలప్ చేస్తే.. తాజాగా రేవంత్ సర్కారు సైతం తాము తగ్గేదేలేదన్న రీతిలో ఓంకారేశ్వరాలయాన్ని నిర్మిస్తున్నారు. ఇందుకోసం రూ.1108 కోట్ల భారీ ఖర్చుకు తెర తీశారు. ఇందులో ఓంకారేశ్వరాలయానికి రూ.948.65 కోట్లు ఖర్చు అయితే.. దానికి అనుబంధంగా ఉండే ఆలయాలు.. ఇతర వసతుల కోసం మిగిలిన నిధులను ఖర్చు చేస్తారు.మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా మంచిరేవులలోని వీరభద్రస్వామి గుట్టపై ఓంకారేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ఓకే చెప్పేసింది. ప్రధాన దేవాలయాన్ని రూ.598.98 కోట్లు.. ఆలయం చుట్టూ భవనాలు.. వసతులు.. ఇతర డెవలప్ మెంట్ యాక్టివిటీల కోసం రూ.349.67 కోట్లు.. మూసీ ఒడ్డున రోడ్ల నిర్మాణానికి రూ.159.62 కోట్ల ఖర్చుకు ఓకే చేస్తూ తాజాగా పురపాలక శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.ఇంతకూ ఈ గుడిని ఎక్కడ నిర్మిస్తారన్న విషయంలోకి వెళితే.. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని డెవలప్ చేయటానికి సిద్ధం చేసిన డీపీఆర్ లో ఈ వివరాల్ని స్పష్టంగా పేర్కొన్నారు. మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి.. మచిలేశ్వరస్వామి ఆలయాల పక్క ఉన్న ఎనిమిది ఎకరాల్లో ఓంకారేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మిస్తారు. అందులోనే శ్రీ వీరభద్ర - భద్రకాళి టెంపుల్.. శ్రీ లలితా మహా త్రిపుర సందరీదేవి.. శ్రీ బాలగణపతి స్వామి.. శ్రీ బాలసుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు ఉండనున్నాయి.గర్భాలయం ఎత్తు 64 అడుగులుగా చెబుతున్నారు. మహా మండపం 44 స్తంభాలతో నిర్మిస్తారు. కాకతీయ ఆలయనిర్మాణ మూలశైలితో ఉండే ఈ ఆలయం నాగర శైలి వాస్తుకళతో ఆలయ శిఖరాల్ని రూపొందిస్తారు. ఆలయ సముదాయం రెండు ప్రాకారాలతో.. నాలుగు దిక్కులా ఎనిమిది భారీ రాజగోపురాలతో ఏర్పాటు చేయనున్నారు. ముందు భాగంలో 91 అడుగుల ఎత్తు.. తొమ్మిది అంతస్తుల్లో మహా రాజగోపురాన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. ఆలయ నిర్మాణానికి

రామప్ప దేవాలయ పరిసరాల్లో లభించే రాయిని ఉపయోగించనున్నారు.ఆలయం చుట్టుపక్కల వంద అడుగుల వెడల్పుతో రహదారిని ప్లాన్ చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆలయాన్ని ఒక కొలిక్కి వచ్చేలా నిర్మాణ పనులు చేయాలని భావిస్తున్నారు. మొత్తానికి కేసీఆర్ ప్రభుత్వంలో యాదాద్రి భారీ ఎత్తున పునర్ నిర్మిస్తే.. సీఎం రేవంత ఓంకారేశ్వరాలయం పేరుతో నిర్మిస్తున్న ఆలయం.. రానున్న రోజుల్లో మరో ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా మారుతుందన్న మాట వినిపిస్తోంది.

# ఎర్రవల్లిలో 45 ఎకరాల మిస్సింగ్

**హైదరాబాద్, అక్టోబరు 8, పెన్ పవర్:**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న భూమి రికార్డులను సమర్పించాలని కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. 22 ఏపై శాసనసభలో గత నెల 16వ తేదీన నిర్వహించిన చర్చలో ఆ భూములపై విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ విచారణ పురోగతిపై మంగళవారం రాత్రి ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచారణ పురోగతిపై సీఎం కమిటీ సభ్యులను ప్రశ్నించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉందని, కానీ తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. రికార్డులో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉందని అధికారులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్ 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం 'తెలంగాణ అమరవీరుల కాలనీ'ని నిర్మించాలని సీఎం ఆదేశించారు.అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలని, వచ్చే జూన్ 2లోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మల్లన్న సాగర్ నీటిని అనధికారికంగా వినిగియోంచే వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ ప్రాంతం ఆయనకు రాజకీయంగా, వ్యక్తిగతంగా అత్యంత కీలకం అన్న సంగతి తెలిసిందే. గతంలో కేసీఆర్ ఎక్కువ సమయం ఇక్కడే గడుపుతుండటంతో దీనిని రాజకీయంగానూ ఓ ముఖ్య కేంద్రంగా భావిస్తారు. దాదాపు మూడు వారాల క్రితం శాసనసభలో ఈ భూముల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించగా.. ఇప్పుడు అధికారికంగా విచారణ, నోటీసుల జారీ దశకు చేరుకుంది. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ స్పందన ఎలా ఉండబోతుందనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# అడ్డంగా బుక్కైన మల్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 8, పెన్ పవర్:**
తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రవర్తన దుమారం రేపుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం లబ్ధిదారులతో మాట్లాడేందుకుఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఆర్టీసీ బస్సు ఎక్కారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నుంచి యామ్జాల్ వైపు వెళ్తున్న బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో.. ఆయన ఓ కళాశాల విద్యార్థినితో మాట్లాడుతూ ఆమెను అసభ్యకరంగా తాకినట్లు ఉన్న వీడియో దృశ్యాలు బయటకు రావడంతో వివాదం రాజుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతోవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై చిన్మయి శ్రీపాద సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళలు, అమ్మాయిల పట్ల ఎలా ప్రవర్తించాలి, వారిని తాకకుండా ఎలాఉండాలో కాంగ్రెస్ పార్టీ తమ మగ ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది అంటూ ఆమె ఘాటుగా విమర్శించారు. ఎదుటి వ్యక్తి అంగీకారం అనే ప్రాథమిక భావనపై సదరు ఎమ్మెల్యేకు కనీసఅవగాహన లేదని ఆమె మండిపడ్డారు. శారీరక స్పర్శ విషయంలో మహిళ అసౌకర్యంగా భావించినప్పుడు నాయకుడి వయస్సుతో సంబంధం ఉండదని ఆమె తన పోస్ట్‌లో స్పష్టం చేశారు.మరోవైపు ఈవ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ప్రజలకు రక్షణగా నిలవాల్సినప్రజాప్రతినిధులే బహిరంగంగా ఇలాంటి అసభ్య ప్రవర్తనకు పాల్పడటం సిగ్గుచేటని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై వెంటనే చట్టపరమైన

కఠిన చర్యలు తీసుకోవాలని, దీనిపై కాంగ్రెస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమయ్యే క్రమంలో ప్రజాప్రతినిధులు కనీస హుందాతనాన్ని పాటించాల్సినఅవసరం ఉందని ఈ ఘటన మరోసారి చర్చనీయాంశంగా మార్చింది. మహాలక్ష్మి పథకం ప్రచారం కోసమంటూ బస్సు ఎక్కి విద్యార్థిని పట్ల అనుచితంగా వ్యవహరించారన్న ఆరోపణలు కాంగ్రెస్ పార్టీని

ఇరకాటంలోకి నెట్టాయి. ఈ వివాదంపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నుంచి ఎలాంటి వివరణ వస్తుందోనని ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# తెలంగాణలో రోడ్డు ప్రమాదాలనివారణకు 4 ఈ

**హైదరాబాద్, అక్టోబరు 8, పెన్ పవర్:**
తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించేందుకు 4ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్ అంశాలఆధారంగా కార్యాచరణ చేపట్టనున్నారు. అధిక ప్రమాదాలు నమోదవుతున్న ఏడు జిల్లాల్లో ప్రమాదాల కారణాలను విశ్లేషించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగినవెంటనే క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించడంతోపాటు రహదారుల్లోని లోపాలను గుర్తించి సరిచేయాలని సూచించారు. కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, అధికారులు, సేవ్ ఫౌండేషన్ ప్రతినిధులతోవీడియోకాన్ఫరెన్స్‌లో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు.రోడ్డుప్రమాదాలు, వాటి కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్యను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 4ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. రోడ్డు భద్రతను నాలుగు కీలక అంశాలుగా విభజించి సమగ్ర చర్యలు చేపట్టడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం. ప్రమాదాలుఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటికి కారణాలను విశ్లేషించి, మరణాలను తగ్గించేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నారు.డీజీపీ కార్యాలయం నుంచి రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి ఏడు జిల్లాల కలెక్టర్లు, నలుగురు పోలీస్ కమిషనర్లు, సంబంధిత యూనిట్ అధికారులు, సేవ్ ఫౌండేషన్ ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షనిర్వహించారు. టార్గెట్ జీరో ఫెటాలిటీ డిస్ట్రిక్ట్స్ ఇన్ తెలంగాణ అంశంపై జరిగిన ఈ సమావేశంలో ఆయా జిల్లాల్లో ప్రమాదాల తీవ్రత, కారణాలు, నివారణ చర్యలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టుఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు డీజీపీ తెలిపారు. ఇందులో తెలంగాణకు చెందిన ఏడు జిల్లాలు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో ప్రతి ప్రమాదానికి సంబంధించిన కారణాలను లోతుగా విశ్లేషించి, ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా బ్లాక్‌స్పాట్లు, రహదారి నిర్మాణ లోపాలు, సరైన సైన్‌బోర్డులు లేకపోవడం, వెలుతురు సమస్యలు వంటి అంశాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని సూచించారు.ప్రమాదం జరిగిన తర్వాతక్షతగాత్రులకు అందే వైద్యం కూడా ప్రాణాలను కాపాడటంలో కీలకమని డీజీపీ పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి అత్యవసర సేవలు త్వరగా చేరుకునేలా వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆసుపత్రుల్లో గోల్డెన్‌అవర్‌లో చికిత్స అందేలా సమన్వయం పెంచాలని సూచించారు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, డ్రైవర్లలో అవగాహన, ప్రమాదకర డ్రైవింగ్‌పై కఠిన చర్యలకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు.

4ఈ అంటే ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్

అవగాహన (Education): డ్రైవర్లు, విద్యార్థులు, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించడం.ఇంజినీరింగ్ (Engineering): ప్రమాదాలకు కారణమయ్యే రహదారి డిజైన్ లోపాలు, బ్లాక్‌స్పాట్లు, మలుపులు, వెలుతురు, సైన్‌బోర్డులు తదితర సమస్యలను గుర్తించి సరిచేయడం.

అమలు (Enforcemen): వేగ పరిమితులు, హెల్మెట్, సీట్‌బెల్ట్, డ్రంక్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా చర్యలు తీసుకోవడం.

అత్యవసర సహాయం (Emergency Suppor): ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్, పోలీసు, వైద్య బృందాలు స్పందించేలా వ్యవస్థను బలోపేతం చేసి, క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో

అత్యవసర చికిత్స అందించడం.

# ఇద్దరు టీడీపీ ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్



**విజయవాడ, అక్టోబరు 8, పెన్ పవర్:**
టీడీపీ అధిష్టానం ఇద్దరు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరువూరులో టీడీపీ నేతల మధ్య వివాదం, దెందులూరులో టోల్ ప్లాజా ఘటనలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుఆరా తీశారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ బాలకోటయ్య మధ్య వివాదంపై చర్చించారు. కొలికపూడి బాలకోటయ్య నుంచి వివరాలు, వివరణ కోరారు. ఇటు చింతమనేని నుంచి టోల్‌ప్లాజా ఘటనపై వివరణ తీసుకున్నారు.ఏపీలో టీడీపీ నేతల వరుస వివాదాలపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటుగా మరో నేతను పిలిచి వివరణతీసుకుంది. మరోసారి ఇలాంటివి జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించింది. కొద్దిరోజులుగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు , ఏపీ సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్యల మధ్య వివాదం రేగింది. కొలికపూడి శ్రీనివాసరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి చేశారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని బాలకోటయ్య అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దమ్ముంటే తానుటీచర్‌పై దాడి చేశానని నిరూపించాలని.. లేకపోతే బాలకోటయ్య కార్యాలయం వద్ద ఆందోళన చేస్తానని కొలికపూడి కౌంటర్ ఇచ్చారు. కొద్దిరోజులుగా ఇద్దరు నేతలు పరస్పరం ఆరోపణలుచేసుకుంటున్నారు.ఇద్దరు నేతలపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్న్?న్నారని.. ఇద్దరిని పిలిచి మాట్లాడాలని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావునుఆదేశించింది. ఆయన బాలకోటయ్యను, కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి మాట్లాడారు. ఇటీవల జరిగిన పరిణామాలపై ఇద్దరు నేతల నుంచి విడివిడిగా వివరణ తీసుకున్నారు. ఇద్దరి కారణంగా కొత్తతలనొప్పులు వస్తున్నాయని.. ఇలాంటి వ్యవహారశైలం మంచిది కాదని పల్లా హెచ్చరించారు. ఇలాంటి వాటిని పార్టీ సహించదని తేల్చి చెప్పారు.. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు.ఒకవేళ నేతల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అవన్నీ మానేసి ఇలా పదే, పదే రచ్చకెక్కడం సరికాదన్నారు.కొలికపూడి,బాలకోటయ్య వివాదంతో పాటుగా మూడు రోజుల క్రితం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పైనా కొన్ని ఆరోపణలు వచ్చాయి. వెదురుపావులైరు టోల్‌ప్లాజా దగ్గర టిప్పర్ల డ్రైవర్లు టోల్ ఛార్జీలుచెల్లించకుండా కొద్దిసేపు హంగామా చేశారు. ఈ టిప్పర్లు చింతమనేని ప్రభాకర్‌వి అంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ అంశం వివాదం కావడంతో అధిష్టానం ఆరా తీసింది. వివరణ ఇవ్వాలంటూ చింతమనేనిని ఆదేశించగా.. ఆయన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వివరణ ఇచ్చారు. టోల్‌ప్లాజా దగ్గర టిప్పర్లకు తనకు సంబంధం లేదని.. అవి తనవి కాదని, డ్రైవర్లతో కూడా సంబంధం లేదని చింతమనేనివివరణ ఇచ్చారు. తనకు సంబంధం లేని వివాదంలోకి లాగుతున్నారని పల్లాతో చెప్పారు. వ్య క్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలకు దూరంగా ఉంటూ పార్టీ క్రమశిక్షణ, ఐక్యతను కాపాడాలని నేతలకు పల్లాసూచించారు. టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు వివాదాలకు దూరంగా ఉండాలని పదే, పదే హెచ్చరిస్తోంది.. అయినా సరే నేతలు ఇటీవల కాలంలో వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు.

## 100 శాతం స్ట్రైక్ రేటే లక్ష్యం

**విజయవాడ అక్టోబరు 8, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే వ్యూహాత్మక ఫోకస్ పెట్టారు. 2024 సార్వత్రిక ఎన్నికల నాటి సీట్ల సర్దుబాటు ఫార్ములాను కాకుండా,క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ బలాన్ని బట్టి మెరుగైన స్థానాలు సాధించడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఒకవేళ లైట్ గా తీసుకుంటే ఈ ఎన్నికలు సరే.. వచ్చే శాసనసభ ఎన్నికల్లో జనసేన భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. పవన్ కళ్యాణ్ నాయకత్వాని స్థానిక సంస్థల ఎన్నికలు ఒక పరీక్ష అని చెప్పాలి. ఎందుకంటే ఆయనను నమ్మి పన్నెండేళ్ల నుంచి నడిచిన వారు నేడు కూడా పదవులుపొందకపోతే ఇక రాజకీయాల్లో కొనసాగకపోవచ్చు. వారిలో నైరాశ్యం నిండుకుంటే ఆ ప్రభావం జనసేనపైనే ఎక్కువ ప్రభావం పడుతుంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ తన సొంత సామాజికవర్గమైన కాపులకుఒకింత దూరంగా వ్యవహరిస్తున్నారు. ఇక మిగిలింది పార్టీ కార్యకర్తలు. అభిమానులు. ఆయన అభిమానులు పదవులను ఆశించరు. కానీ పార్టీ నేతలు మాత్రం పదవుల కోసమే ఇంతకాలం ఓపిగ్గా వేచిఉన్నారు. ఇప్పటికే కొందరు ఓపెన్ అయిపోతున్నారు. తమకు సీటు రాకుంటే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని హెచ్చరిస్తున్నారు.. అందుకే పవన్ కళ్యాణ్ నిన్న చంద్రబాబు తో సుదీర్ఘంగా చర్చించారు.పన్నెండేళ్ల నుంచి కష్టపడిన కార్యకర్తలకు ఏదో ఒక పదవి దక్కాలని పవన్ కళ్యాణ్ కూడా ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల సన్నద్ధతలో భాగంగా పవన్ కళ్యాణ్ అండ్ టీమ్ తీసుకుంటున్ననిర్ణయాలు ఒకింత కటువుగానే ఉంటాయన్న అభిప్రాయం పార్టీ నేతల్లో నెలకొంది. ఆ అభిప్రాయాన్ని నెలకొల్పింది పవన్ కళ్యాణ్ మాత్రమే. ఈసారి రాజీ పడబోమని, గెలిచే స్థానాల్లో ఖచ్చితంగా పోటీచేస్తామని, అవసరమైతే స్నేహపూర్వక పోటీకి దిగుతామని చెప్పి వారికి ఒక ఉప్పందించినట్లయింది. దీంతో తమకు సీటు రాకపోయినా పోటీ చేయవచ్చున్న భావన ఎక్కువ మంది జనసేన నేతల్లో ఉంది.టీడీపీ స్థానిక నాయకత్వం ఎలాగూ ఒప్పుకోదు. ఆ సమయంలో తాము బరిలోకి దిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే తమ బలం ఏంటో చూపించాలని చాలా మంది ద్వితీయ శ్రేణి నేతలు భావిస్తున్నారు.ఇందుకోసం తమ అనుచరులు, సన్నిహితులతో సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిన తర్వాతే ఇలాంటి సమావేశాలు ఎక్కువవుతున్నాయి. . నిన్న ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నివాసంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మధ్య సీట్ల సర్దుబాటు, మేయర్ అభ్యర్థుల ఎంపిక, మరియు సమన్వయ కమిటీల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. 100 శాతం విజయాలే లక్ష్యంగా ఏ ఒక్క స్థానం కూడా ప్రతిపక్షాల ఖాతాలోకి వెళ్లకుండా పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని ఇరు నేతలు నిర్ణయించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రత్యేకంగా సమన్వయ కమిటీలను ప్రకటించారు. అంతేకాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీకి సరికొత్త జోష్ ఇచ్చేందుకు వీలుగా పాత పార్లమెంట్ కమిటీలను రద్దు చేసి, నిరంతరం ప్రజల్లో ఉండే యాక్టివ్ లీడర్లతో నూతన కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్నారు.గత ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడినగ్రౌండ్ లెవల్ కార్యకర్తలకు, వీరమహిళలకు స్థానిక ఎన్నికల ద్వారా తగిన గుర్తింపు, రాజకీయ అవకాశాలు కల్పించడమే పవన్ కళ్యాణ్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన సీట్లఫార్ములా కాకుండా, ఆయా నియోజకవర్గాల్లో జనసేనకు ఉన్న సంస్థాగత బలాన్ని బట్టి సీట్లు డిమాండ్ చేయాలని పార్టీ నేతలకు సూచించారు.అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే స్థానిక ఎన్నికల్లో కూడా జనసేనపోటీ చేసే ప్రతి స్థానంలోనూ విజయకేతనం ఎగరేసేలా శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. మరి చివరకు పవన్ ఈ ఎన్నికల సర్దుబాటులో ఎంత మేరకు సక్సెస్ అవుతారో చూడాల్సి ఉంది.

# కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

**శ్రీకాకుళం అక్టోబరు 8, పెన్ పవర్:**
కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది.మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతిచేస్తున్నారు.మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండేభూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలోమొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగాపిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులుతగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకుప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు.
పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలిమొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.

# హస్తం ముందే చేతులు ఎత్తేసిందా..



**కడప, అక్టోబరు 8, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయాలనే అనుకుంటోంది. కానీ ఇంత వరకూ దానికి సంబంధించి కార్యాచరణ ను మాత్రం సిద్ధం చేయడం లేదు. ఈ ఎన్నికల్లోరాష్ట్రంలోని అన్ని స్థానాల్లోనూ ఒంటరిగా లేదా కలసి వచ్చే భాగస్వామ్య పక్షాలతో కలిసి గానీ పోటీ చేయాలనే బలమైన ఉద్దేశంతో పార్టీ ఉంది. కానీ క్షేత్రస్థాయిలో నేతల పర్యటనలు లేవు. ఆంధ్రప్రదేశ్ చీఫ్
వైఎస్ షర్మిల కూడా పెద్దగా స్థానిక సంస్థల ఎన్నికలను పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికే కూటమిలోని మూడు ప్రధాన పార్టీలు, వైసీపీలు వరసగా నేతలతో సమావేశాలు పెడుతూ అభ్యర్థులఎంపికతో పాటు ప్రచారం, సమన్వయం వంటి అంశాలపై చర్చిస్తున్నారు. కాని కాంగ్రెస్ పార్టీ మాత్రం క్షేత్ర స్థాయిలో సమావేశాలు పెట్టిన దాఖలాలు కనిపించడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగానిలబడితేనే కనీసం ఓటు బ్యాంకు పెంచుకోవడానికి వీలవుతుంది. అప్పటికప్పుడు బీ ఫారంలు పంపిణీ చేసినంత మాత్రాన వారు పర్మినెంట్ నేతలు కారు. అభ్యర్థుల ఎంపికలోనూ జాగ్రత్తలుపాటించాలి.మ్యాప్‌లు చూడండి. కానీ ఇప్పుడు మాత్రం ఏపీ కాంగ్రెస్ లో ఆ ఛాయలే కనిపించడం లేదు. వైఎస్ షర్మిల తన ఇంట్లో జరిగే శుభకార్యం విషయంలో బిజీగా ఉన్నారు. మిగిలిన సీనియర్‌నేతలయినా పట్టించుకుని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ కొందరు నేతలను కలిసే ప్రయత్నమూ చేయకపోవడం ఈ అనుమానాలకు తావిస్తుంది. అసలు పోటీ చేయాలంటే కేవలం బీ ఫారం ఉంటే సరిపోదు.అందుకు సరైన అభ్యర్థి ఉండాలి. ఎన్నికల సమయంలో ప్రచారానికి వెళ్లినా అది వర్క్ అవుట్ కాదు. పట్టున్న నేతలు స్థానికంగా ఎవరినో గుర్తించి వారికి టిక్కెట్ ఇస్తామని చెప్పి రంగంలోకి దించాలి. ఇప్పుడుఆలస్యం చేసే ఉన్న కొద్ది మంది నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రమాదాలు కూడా ఉన్నాయి. అసలే కాంగ్రెస్ కు ఆంధ్రప్రదేశ్ లో ఓటు బ్యాంకు తక్కువగా ఉంది. ఇటువంటి సమయంలో ఇలాంటి చర్యలతో పార్టీ
పరిస్థితి మరింత దిగజారే అవకాశముందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ పి.వి. మోహన్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ కార్యవర్గ,పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల స్థానాల్లో పోటీ చేయాలని అధికారికంగా తీర్మానించారు. కేవలం తీర్మానం చేస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పర్యటనలుచేయాలి. తామున్నామంటూ ద్వితీయ శ్రేణినేతలకు భరోసా ఇవ్వాలి. ఎన్నికల నిర్వహణ కోసం ప్రతీ జిల్లాలో మాజీ డీసీసీ అధ్యక్షులు, పీఏసీ సభ్యులు, సీనియర్ నాయకులతో కూడిన జిల్లా ఎన్నికలకమిటీలను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తోంది. బీజేపీ, అధికార ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఉన్న శక్తులను ఏకం చేసేందుకు, 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు మరియు ఇతర భావసారూప్యత గలసంస్థలతో పొత్తులపై చర్చలు జరిపేందుకు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపు తీసుకురావాలని, తద్వారా రాష్ట్రంలో తమఉనికిని గట్టిగా చాటుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది.కాబట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం పోటీ చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని సీట్లలోనూ అభ్యర్థులను నిలబెట్టాలనే పక్కా ప్రణాళికతో
కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. కానీ కనీసం పోటీ ఇచ్చే నేతలను ఎంపిక చేయడమే కాంగ్రెస్ కు అసలైన సవాల్.

# వ్యూహం ఉందంటారు..సరైన దారి కనిపించడం లేదు సామీ..!




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లో ఏ పార్టీకైనా కాలంతో పాటు వ్యూహాలు మారడం సహజం. జనసేన పార్టీ ప్రస్తుత రాజకీయ ప్రయాణంలో మరింత నిలదొక్కుకోవడానికి, ప్రజల్లో బలంగా దూసుకెళ్లడానికి కొన్ని కీలకమైన అంశాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన స్థాపన జరిగిన పన్నెండేళ్లు దాటుతున్నా క్షేత్రస్థాయిలో బలోపేతం చేయకపోవడం ఒక విధంగా నాయకత్వం వైఫల్యమే. పవన్ కళ్యాణ్ స్లో అండ్ స్టడీ విన్స్ ది రేస్ అన్నట్లుగా రాజకీయాల్లోకి ఎదగాలని భావించారు. అందుకే పార్టీ నిర్మాణంపై పెద్దగా ఫోకస్ పెట్టలేదు. పార్టీ నిర్మాణం జరిగి నేతలు ఎక్కువయిన కొద్దీ పంచాయతీలు కూడా ఎక్కువవుతాయని ఆయన ఆందోళన పడటంలో నిజం ఉండవచ్చు. కానీ అదే సమయంలో పార్టీని నిలబెట్టేది క్షేత్రస్థాయి నాయకత్వమేనన్న విషయాన్ని గుర్తించాలి. చరిష్మా, నాయకత్వంపై నమ్మకం కొన్ని రోజుల పాటు మాత్రమే ఉంటుంది. ఎల్లకాలం ఉండదు. అదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అది తన రూటు మార్చుకుంది. చివరకు పిఠాపురం నియోజకవర్గంలోనే పార్టీ గాడి తప్పుతుండటం ఇప్పుడు ఆందోళనకు దారి తీస్తుంది.

**క్షేత్రస్థాయి నిర్మాణం చేపట్టడంలో...**
జనసేనను క్షేత్రస్థాయి నిర్మాణం చేయడంలో పార్టీ నాయకత్వం పూర్తిగా విఫలమయ్యారు. పార్టీని ప్రతి గ్రామం, వార్డు స్థాయికి తీసుకెళ్లడం. కేవలం పవన్ కళ్యాణ్ ఇమేజ్‌పైనే కాకుండా, స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడం చాలా ముఖ్యం. కానీ పవన్ పర్యటనలతోనే ఓట్లు రాలుతాయని భావించారు. అందుకే ఎన్నికల సమయంలో పర్యటనలు చేసినంత మాత్రాన అది పెద్దగా పనిచేయవు. అప్పటికే జనసేన మద్దతుగా నిలిచిన ఓటు బ్యాంకు ఇతర పార్టీల వైపునకు మళ్లే అవకాశముంది. ఆల్రెడీ అది జరిగిపోయింది. ఇప్పుడు ఇతర పార్టీల నేతలను చేర్చుకున్నంత మాత్రాన జనసేనకు పెద్దగా వచ్చే ఇమేజ్ లేదు. క్రేజ్ పెరగదు. అది మర్చిపోయి పార్టీకి నమ్మకంగా ఉండే నాయకత్వాన్ని నియమించుకోవడంలో మాత్రం కొంత నాయకత్వం ఫెయిలయిందనే చెప్పాలి. ఇప్పటికిప్పుడు నాయకత్వ బాధ్యతలను అప్పగించినా వారు పుంజుకునే పరిస్థితి ఉండదు.

**అధికారంలోకి వచ్చిన వెంటనే...**
అదేదో అధికారంలోకి రాగానే నియామకాలు చేపట్టి ఉంటే ఇప్పటికే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అయి ఉండేదన్నఅభిప్రాయం వ్యక్తమవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో నాయకత్వం ఎవరు వహించాలన్న దానిపై ఒకరి మొహం ఒకరు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితికి ప్రధాన కారణం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని చెప్పకతప్పదు. రాజకీయాల్లో మరింత రాణించాలన్నా, పార్టీ బలోపేతం కావాలన్నా కంటి తుడుపు చర్యలు తీసుకుంటే సరిపోదన్న వాస్తవాన్ని గుర్తెరగాలి. ప్రజల రోజువారీ సమస్యలపై ప్రధానంగా ఉపాధి, వ్యవసాయం, విద్య, వైద్యం పార్టీకి ఉన్న స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లగలగాలి. పవన్ కళ్యాణ్ తర్వాత పార్టీని నడిపించే, ప్రజల్లో గుర్తింపు ఉన్న బలమైన నాయకులను అన్ని జిల్లాల్లోనూ తయారు చేసుకోవాలి. కేవలం డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ మాత్రమే కాకుండా, నిరంతరం ప్రజా పోరాటాలు, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రజలతో మమేకం అవ్వడంతోనే పార్టీ బలోపేతం అవుతుందని గుర్తించాలి. లేకుంటే సేన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంటుంది. అది కూటమిలోని ప్రధాన పార్టీలకు మాత్రం ఉపయోగపడుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ట్రంప్ ను నగ్నంగా నిలబెట్టిన ఓ కళాకారుడి సెటైర్.. వైరల్



అధికారం.. సంపద.. అహంకారం.. ఈ మూడింటినీ ఒకే ఫ్రేమ్‌లో పెట్టి చూపించాలనుకుంటే ఏం చేయాలి? సరిగ్గా ఇదే ఆలోచన వచ్చింది డానిష్ ప్రసిద్ధ కళాకారుడు జెన్స్ గాల్షియోట్‌కు. ఫలితమే ఫ్రాన్స్ పార్లమెంట్ ప్రాంగణంలో వెలిసిన డోనాల్డ్ ట్రంప్ 23 క్యారెట్ల బంగారు పూతతో ఉన్న ఒక వినూత్న వ్యంగ్య శిల్పం. సాధారణంగా నాయకులకు విగ్రహాలు పెట్టడం అంటే పొగడ్తలు, శాల్వాలు, దండలతో పూజించడం. కానీ ఇక్కడ కథ పూర్తిగా వేరు..

### మెరిసే బంగారం.. మోసే సామాన్యుడు..

ఈ శిల్పంలో ట్రంప్ ఒంటిపై 23 క్యారెట్ల పసిడి వెలుగులు జిగేల్ మంటున్నాయి. బయటకు కనిపిస్తున్న ఈ వైభవం అధికార గర్వానికి, సంపద ప్రదర్శనకు ప్రతీక. అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ట్రంప్ నగ్నంగా ఒక అతి చిన్న సామాన్య వ్యక్తి వీపుపై హుందాగా కూర్చుని ఉన్నారు. కింద ఉన్న ఆ చిన్న వ్యక్తి ఆ భారాన్ని మోయలేక నడుము వంగిపోయి కుంగిపోతున్నాడు. అంటే.. పాలకుల మెరిసే నిర్ణయాలు, మెరుపు దండయాత్రల భారాన్ని చివరికి మోయాల్సింది మోచేతి నీళ్లు తాగే సామాన్యుడేనని ఎంత కళ్ళకు కట్టినట్టు చెప్పారో కదా..

### క్రిందికి దిగడం తప్ప.. ఏదైనా చేస్తా..

ఈ శిల్పానికి జతచేసిన వ్యాఖ్య మరింత పదునైన సెటైర్ గా ఉంది. "నేను ఓ మనిషి వీపుపై కూర్చున్నాను. అతడు భారం తాళలేక కుంగిపోతున్నాడు. అతడికి సాయం చేయడం కోసం నేను ఏమైనా చేస్తాను.. ఒక్క అతని వీపుపై నుంచి కిందికి దిగడం తప్ప" అనే కొటేషన్ ట్రంప్ ను చెంప దెబ్బ కొట్టినట్టుగా ఉంది. రాజకీయ నాయకులు 'ప్రజల కోసమే మేం ఉన్నాం' అని వేదికలపై ఇచ్చే బిల్డప్‌లకు, ఆచరణలో వారు సీటును వదలకుండా చేసే జిమ్మిక్కులకు ఇంతకంటే మంచి ఉదాహరణ ఉంటుందా? అధికార పీఠాన్ని వదలకుండా సానుభూతి వచనాలు పలకడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని గాల్షియోట్ ఈ ఒక్క వాక్యంతో తోలు తీశారు. అందుకే ఈ శిల్పానికి 'కింగ్ ఆఫ్ ఇన్‌జస్టిస్' అంటే అన్యాయానికి రాజు అనే పేరు సరిగ్గా సరిపోయింది.

### నగ్నత్వంలో దాగున్న 'రాజకీయ నిజభాష'

23 క్యారెట్ల బంగారం ధనికుల, పాలకుల బాహ్య వైభవాన్ని చూపిస్తే.. నగ్నత్వం వారి అసలు స్వరూపాన్ని, అధికార అహంకారం వెనుక ఉన్న నైతిక దిగజారుడుతనాన్ని సూచిస్తోంది. 'రాజు దిగంబరుడు' అనే పాత సామెతను ఆధునిక రాజకీయాలకు అన్వయిస్తూ రాజకీయం ఎలా కళ ద్వారా ప్రశ్నించబడుతుందో ఈ శిల్పం నిరూపించింది. ట్రంప్ బంగారు శిల్పం కేవలం ఒక కళాఖండం మాత్రమే కాదు.. అధికార మదంతో కళ్ళు మూసుకుపోయిన ప్రతీ పాలకుడికీ, వారి కింద నలిగిపోతున్న సమాజానికి వేసిన ఒక పదునైన ప్రశ్నాపత్రం.

# ఏఐ యుగంలో ఉద్యోగుల హక్కులకు కొండంత అభయం



సాంకేతికత ఎంత వేగంగా దూసుకుపోతున్నా.. మానవ శ్రమ విలువను చట్టం ఎప్పటికీ గౌరవిస్తుందని నిరూపించేలా చైనాలో ఒక అద్భుతమైన న్యాయ తీర్పు వెలువడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ రోజుల్లో అనేక రంగాలు ఆటోమేషన్ వైపు వేగంగా పరుగులు తీస్తున్నాయి. అయితే "ఏఐ వచ్చిందనే సాకుతో ఉద్యోగిని అర్ధాంతరంగా రోడ్డుపై పడేయడం సరికాదు" అంటూ హాంగ్‌జౌ ఇంటర్మీడియట్ పీపుల్స్ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులకు కొండంత ధైర్యాన్ని, ఆశను నింపింది.

### సంక్షోభంలోనూ వెరవని ఆత్మగౌరవం

హాంగ్‌జౌకు చెందిన జౌ అనే ఉద్యోగి ఒక ప్రముఖ సంస్థలో క్వాలిటీ అష్యూరెన్స్ సూపర్‌వైజర్‌గా నెలకు సుమారు 25,000 యువాన్ల వేతనంతో సేవలందించేవారు. పెద్ద భాషా నమూనాల ఫలితాల ఖచ్చితత్వాన్ని పరిశీలించడమే ఆయన ప్రధాన బాధ్యత. అయితే కాలక్రమేణా ఆ పనిని ఏఐ వ్యవస్థలు ఆటోమేట్ చేయడంతో సదరు సంస్థ ఆయన జీతంలో ఏకంగా 40 శాతం కోత విధిస్తూ తక్కువ స్థాయి ఉద్యోగాన్ని ఆఫర్ చేసింది. ఆత్మగౌరవాన్ని.. హక్కులను తాకట్టు పెట్టడానికి ఇష్టపడని జౌ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. దాంతో కంపెనీ ఆయనను ఉద్యోగం నుంచి తొలగించింది. కానీ జౌ వెనకడుగు వేయకుండా న్యాయపోరాటానికి దిగి.. ప్రతి ఉద్యోగి హక్కుల తరఫున నిలబడ్డారు.

### న్యాయం గెలిచింది.. ఆటోమేషన్ కంపెనీ నిర్ణయమే గానీ.. ఉద్యోగికి శాపం కాదు..

ఈ కేసును విచారించిన కోర్టు చారిత్రాత్మక వ్యాఖ్యలు చేసింది. "కంపెనీ ఆటోమేషన్‌ను స్వీకరించడం అనేది ఒక వ్యాపార నిర్ణయం మాత్రమే. దానిని సంస్థ అదుపు చేయలేని అత్యవసర పరిస్థితిగా లేదా నెపంగా చూపి ఉద్యోగిపై భారం మోపడం తీవ్రమైన అన్యాయం" అని స్పష్టం చేసింది. ఏఐ సాంకేతికతను తీసుకువచ్చినంత మాత్రాన ఒక ఉద్యోగిని నేరుగా తొలగించడానికి అది చట్టబద్ధమైన కారణం కాదని కోర్టు తేల్చిచెప్పింది.

### ముందుగా శిక్షణ.. ఆపైనే కొత్త బాధ్యతలు

ఈ తీర్పు ప్రపంచానికి ఒక స్పష్టమైన స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చింది. సాంకేతికత మారినప్పుడు ఉద్యోగికి రీ-స్కిల్లింగ్ (శిక్షణ) ఇచ్చి.. కొత్త సాంకేతికతకు అనుగుణంగా తీర్చిదిద్దడం సంస్థల ప్రాథమిక బాధ్యత. ఉద్యోగి స్థానాన్ని ఏఐతో భర్తీ చేయడం కాదు.. ఏఐని సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ఉద్యోగిని సనిచేయడమే అసలైన ప్రగతి. ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో ప్రపంచానికే నాయకత్వం వహిస్తున్న చైనాలోనే మనుషుల ఉద్యోగ భద్రతకు, కార్మిక హక్కులకు పెద్దపీట వేయడం గమనార్హం.

### మనుషుల నైపుణ్యమే అసలైన శక్తి!

"ఏఐ వచ్చి మనుషులను భర్తీ చేయాలా? లేక ఏఐతో కలిసి మనుషులు మరింత ఉన్నతంగా ఎదగాలా?" అనే ప్రశ్నకు ఈ తీర్పు సానుకూల సమాధానం ఇచ్చింది. సాంకేతిక మార్పులు ఎంత గొప్పవైనా.. వాటిని నడిపించే మానవ శ్రమ, తెలివితేటలు అంతకంటే గొప్పవి. యంత్రాల వేగానికి మానవ శ్రమ బలికాకూడదని.. సాంకేతికతతో పాటు ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందడుగు వేయడమే అసలైన గెలుపని ఈ ఘటన నిరూపిస్తోంది. సాంకేతికత ముసుగులో ఉద్యోగ భద్రతను కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ ఈ తీర్పు ఒక వెలుగుదివ్వెగా నిలుస్తుంది.

# పెళ్లిలో నాన్‌వెజ్ విందు బ్యాన్.. కారణం ఇదే!



ఇండియాలో పెళ్లి అనగానే ఎక్కువ మందికి గుర్తుకు వచ్చేది విందు భోజనం అనడంలో సందేహం లేదు. పెళ్లి తంతు పూర్తి అయినా కాకున్నా టైమ్ కి విందు భోజనం పెట్టి వచ్చిన అతిథులను సంతృప్తి పర్చేందుకు పెళ్లి నిర్వహిస్తున్న ఇరు కుటుంబాలు చాలా ఖర్చు చేయడం మనం చూస్తూ ఉంటాం. డబ్బున్న వారు పదుల రకాల వంటకాలు ఏర్పాటు చేసి పెళ్లి విందు ఇస్తారు. అంబానీ, అదానీ రేంజ్ ధనవంతుల పెళ్లి విందుల్లో వందల రకాల మెను ఉంటుంది. మిడిల్ క్లాస్ వారు కూడా మినిమం నాన్ వెజ్‌తో పెళ్లి విందును ఇవ్వడం మనం ఇండియాలో చూస్తూ ఉంటాం. చాలా కుటుంబాలు పెళ్లి కోసం, పెళ్లి తర్వాత ఇవ్వాల్సిన విందు కోసం అప్పులు చేసి తిప్పలు పడ్డ ఘటనలు ఎన్నో చూస్తూనే ఉన్నాం. తాజాగా ఆ పెళ్లి విందు లపై ఒక గ్రామం నిషేధం విధించింది. పెళ్లిలో నాన్ వెజ్ విందు ఉండకూడదు అని గ్రామ పెద్దలు తీర్మానించారు.

### కర్ణాటకలోని ఒక గ్రామంలో...

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని హరగి అనే గ్రామంలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు పంటలు వేయలేదు, వేసిన పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదు. రాబోయే రెండు ఏళ్ల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని, కరువు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని ఆ ఊరు రైతులు, గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే అనవసర ఖర్చులు చేయవద్దని పెద్దలు తీర్మానించారు. అందులో భాగంగా పెద్ద ఎత్తున ఇచ్చే నాన్ వెజ్ విందు కార్యక్రమాలను పూర్తిగా నిషేదించారు. ఆ గ్రామంలో ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం ప్రకారం పెళ్లి జరిగిన తర్వాత వరుడి కుటుంబం పెద్ద ఎత్తున నాన్ వెజ్‌తో గ్రామస్తులు అందరికీ విందు భోజనం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలా విందు ఏర్పాటు చేయకుంటే ఆ గ్రామంలో సదరు ఫ్యామిలీని చిన్నచూపు చూస్తారు.

### పెళ్లిలో నాన్‌వెజ్ విందు బ్యాన్...

గ్రామంలో ఎప్పుడు పెళ్లి అయినా పెద్ద ఎత్తున విందు భోజనం ఏర్పాటు చేయడం కోసం వరుడి కుటుంబం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అందుకే ఇక మీదట అలా జరగకూడదు అని, ఈ కరువు పరిస్థితుల్లో లక్షల రూపాయలతో వరుడి ఫ్యామిలీ ఎలా విందు ఇస్తుందనే ఉద్దేశంతో గ్రామ పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానికంగా మాట్లాడుకుంటున్నారు. కేవలం నిషేధించి వదిలి వేయకుండా ఒకవేళ వరుడు ఫ్యామిలీ నిషేధం ను ఉల్లంఘించి విందు ఏర్పాటు చేస్తే రూ.లక్ష ఫైన్ విధించనున్నారు. అంతే కాకుండా ఎవరైతే ఆ విందులో పాల్గొంటారో వారికి రూ.50 వేల చొప్పున ఫైన్ విధిస్తామని పెద్దలు తీర్మానించారు. ఈ తీర్మానం ను గ్రామంలో ఏ ఒక్కరు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకోవాల్సిందే అనే నిర్ణయానికి వచ్చారు.

### కరువుతో రైతులు...

కరువు పరిస్థితుల నేపథ్యంలో గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం అంటున్నారు. ఇప్పుడు ఉన్న రేట్ల నేపథ్యంలో నాన్‌వెజ్ విందుకు వరుడి కుటుంబం కనీసం పది లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంత మొత్తం ఈ కరువు పరిస్థితుల్లో కచ్చితంగా అప్పుగానే వరుడి కుటుంబం తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే పెద్దలు ముందు చూపుతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఊరు తీసుకున్న నిర్ణయంను అభినందిస్తున్నారు.

# రష్యాలో ప్లేగ్ మరణాల కలకలం.. తస్సదియ్యా అసలు నిజం తెలుసుకోకుండానే!



రష్యాలోని సైబీరియా ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న ఒక ల్యాబ్ టెక్నీషియన్ మరణం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన రేకెత్తించింది. కుర్ట్ యాంటీ-ప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తున్న 28 ఏళ్ల డారియా శిపలోవా తీవ్రమైన నిమోనియాతో అక్టోబర్ 2న ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆమె ప్రయోగశాలలో పనిచేస్తున్న సమయంలో ప్లేగ్‌కు కారణమయ్యే -యెర్సినియా పెస్టిస్- బ్యాక్టీరియా ఉన్న టెస్ట్ ట్యూబ్ పగిలిపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందనే ప్రచారం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఈ వార్తా కథనాల ఆధారంగా తెలుగు మీడియాలు సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాలా టీవీ చానెళ్లు మరో కరోనాను మించిన ప్రమాదం ముంచుకొస్తోందని ఊదరగొట్టాయి. అయితే సోషల్ మీడియాలలో కొన్ని టీవీ చానెళ్లలో వస్తున్న ఈ వార్తలకు ..అధికారిక నివేదికలకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని ప్రముఖ వార్తా సంస్థ ఔటూచీ తన తాజా కథనంలో స్పష్టం చేసింది. రష్యా హెల్త్ వాచ్‌డాగ్ రోస్పట్‌నాజ్‌డర్ వెల్లడించిన వివరాల ప్రకారం... మరణించిన మహిళ నమూనాలను పరీక్షించగా ఆమె వృత్తిపరమైన పనులకు సంబంధించిన సూక్ష్మజీవులు ఏవీ శరీరంలో లభించలేదు. ల్యాబ్ యాక్సిడెంట్ జరిగిందనే వాదనలో ఎలాంటి నిజం లేదని.. మరణానికి గల కారణం అంతుచిక్కని నిమోనియాగానే అధికారికంగా నిర్ధారించారు.

ఈ ఘటనపై అనవసరమైన భయాలు తలెత్తడానికి గాలి ద్వారా వేగంగా సోకే -న్యూమోనిక్ ప్లేగ్- గురించిన ప్రచారమే ప్రధాన కారణమని నిపుణులు పేర్కొన్నారు. మధ్యయుగాల నాటి -బ్లాక్ డెత్- లాంటి ప్రాణాంతక పరిస్థితులు ఇప్పుడు లేవని ఆధునిక వైద్యంలో యాంటీబయోటిక్స్ ద్వారా ప్లేగ్‌ను ప్రారంభ దశలోనే పూర్తిగా నయం చేయవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔను) స్పష్టం చేస్తోంది. అయితే ముందస్తు జాగ్రత్త చర్యగా ఆమెతో కాంటాక్ట్‌లో ఉన్న సుమారు 200 మందిని.. ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 60 మందికి పైగా సిబ్బందిని వైద్య నిఘాలో ఉంచారు.

ఇదిలా ఉండగా ఈ పరిణామాలపై అమెరికా సహా పలు దేశాలు కూడా నిశితంగా దృష్టి సారించాయి. ఎలాంటి తక్షణ ఆందోళనకర పరిస్థితి లేదని అమెరికా వర్గాలు పేర్కొనగా.. అవసరమైతే రష్యాకు సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. కేవలం వైరస్ లీకైందనే వదంతుల ఆధారంగా దీన్ని భయానక వ్యాప్తిగా పరిగణించలేమని.. ల్యాబ్ ఆధారిత శాస్త్రీయ నిరూపణ వచ్చే వరకు ఇది కేవలం ఒక సందేహాస్పద కేస్ మాత్రమేనని నివేదిక స్పష్టం చేస్తోంది.

మొత్తానికి రష్యాను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో వస్తున్న సంచలనాత్మక హెడ్‌లైన్స్‌ను నమ్మవద్దని అధికారులు కోరుతున్నారు. అధికారిక వర్గాల నుంచి స్పష్టత వచ్చే వరకు ఇలాంటి వదంతులను ప్రచారం చేయవద్దని.. ప్రస్తుత పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని ఈ ఉదంతం ద్వారా స్పష్టమవుతోంది.

# చికిత్సకు ముందు తర్వాత.. ఫోటోలతో ప్రచారాలకు చెక్



చదివినంతనే సదరు ఆసుపత్రికి వెళ్లాలి. వీడియో చూసినంతనే ఫలానా డాక్టర్ కన్సల్టేషన్ తీసుకోవాలన్న ఆసక్తిని రేకెత్తించే ప్రకటనల జోరు అంతకంతకూ పెరుగుతోంది. 'ఈయనే ది బెస్ట్ డాక్టర్.. నా జబ్బును నయం చేశాడు'.. 'చికిత్సకు ముందు ఇలా ఉంటే.. చికిత్స తర్వాత ఇలా మారాను'.. 'మా వద్ద ఐవీఎఫ్ చేయించుకుంటే వందశాతం గ్యారంటీగా ఆరోగ్యకర బిడ్డ పుడుతుంది'.. 'మా వద్ద ట్రీట్ మెంట్ చేయించుకుంటే క్యాన్సర్ నయమవుతుంది'.. ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడన్ని ఆసుపత్రులు.. పలువురు వైద్యులు తమను తాము ప్రమోట్ చేసుకునే తీరు భారీగా కనిపిస్తుంటుంది.

ఈ తరహా ప్రచారాలకు చెక్ పెడుతూ జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు ఆసక్తికరంగా మారాయి. వైద్య రంగాన్ని పూర్తిగా వాణిజ్యంగా మార్చేస్తున్న పాడు రోజుల్లో .. ఈ తరహా మాయా ప్రచారాలకు చెక్ చెబుతూ ఈ తరహా ప్రచారాలకు అడ్డుకట్ట వేసేలా కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఆసుపత్రులు.. వైద్యుల నైతిక ప్రకటన.. ప్రచార సమాచార మార్గదర్శకాల పేరుతో ఒక సమగ్ర నోటీసును విడుదలైంది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు పేర్కొంది.

ఇంతకూ ఎన్ఎంసీ జారీ చేసిన మార్గదర్శకాల్లో ఏముంది? హెల్త్ కేర్ సంస్థలు తమను తాము ప్రచారం చేసుకోవటానికి అనుసరిస్తున్న పద్ధతులు.. ప్రచారంతో రోగులను ఆకర్షించే తీరు ఈ మధ్య కాలంలో ఎక్కువైంది. అంతేకాదు.. సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు.. తమ పేషెంట్ల ద్వారా తమ ఆసుపత్రి అంత పెద్దది.. ఇంత గొప్పదన్న ప్రచారం పెరుగుతోంది. సోషల్ మీడియాలో ఈ హోరు అంతకంతకూ ఎక్కువ అవుతోంది. వినూత్న మార్గాలతో రోగులను ఆకర్షించే విధానానికి పెద్దపీట వేస్తున్నారు. ఇలాంటి వేళలో.. తాజా మార్గదర్శకాలు విడుదలయ్యాయి.

రోగుల చికిత్సకు ముందు చికిత్స తర్వాత ఉంటే ఫోటోలు.. సర్జరీ వీడియోలు.. స్కాన్ రిపోర్టులను సోషల్ మీడియాలో పోస్టు చేయకూడదు.

ఇతను అత్యుత్తమ వైద్యుడు.. నెంబర్ వన్ డాక్టర్.. నా జబ్బు ఎంత త్వరగా నయమైందో తెలుసా? అంటూ రోగుల చేత వీడియోలు.. రివ్యూలు ఇకపై చెప్పించకూడదు.

రోగుల ప్రశంసలు.. రివ్యూలను ప్రమోషన్ కోసం వినియోగించకూడదు.

ప్రముఖులు.. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో పెయిడ్ ప్రమోషన్లు చేయించటం తాజాగా జారీ చేసిన నిబంధనలకు విరుద్ధం.

డీప్ ఫేక్.. ఏఐ సాయంతో క్రియేట్ చేసిన ప్రచార చిత్రాలు.. వీడియోలపై బ్యాన్

మా వద్ద ఫలానా ఆరోగ్య సమస్యకు 100 శాతం ఫలితం ఖాయం లాంటి అతిశయోక్తులను క్లెయిమ్ చేయకూడదు.

రోగి తనకు తానుగా వైద్యుల గురించి.. ఆసుపత్రుల గురించి గొప్పలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా.. అలాంటి ప్రచారాలు ఇకపై చెల్లవు. వైద్యులు కేవలం తమ విద్యార్హతలు.. సంప్రదింపుల సమయాలు.. సాధారణ ఆరోగ్య అవగాహన అంశాలపైన మాత్రమే సమాచారం ఇవ్వాలి.

సోషల్ మీడియాలోనూ తమ అర్హతకు సంబంధించిన సమాచారాన్ని కేవలం అవగాహన పెంచేలా ఇవ్వొచ్చు.

ఇంతకూ ఈ మార్గదర్శకాలు ఎందుకు విడుదలయ్యాయి? అన్న ప్రశ్నకు సమాధానం వెతికితే ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. సుప్రీంకోర్టులో దాఖలైన ఒక కేసు విషయంలో జాతీయ వైద్య మండలి తాజాగా కఠిన మార్గదర్శకాల్ని జారీ చేసినట్లుగా చెబుతున్నారు. 2023లో సుప్రీంకోర్టులో నమోదైన కేసు.. తాజా మార్పునకు కారణంగా చెబుతున్నారు. తాజా మార్గదర్శకాల ప్రకారం లిమిటెడ్ ఆఫర్.. ఉచిత ఓపీడీ కన్సల్టేషన్.. డయాగ్నస్టిక్ టెస్టులపై క్యాష్ బ్యాక్.. ఇలా వ్యాపార కోణంలో చేసే ప్రచారాలకు చెక్ చెప్పారు.

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు.. రోగుల ఆరోగ్య ప్రయోజనాల మేరకు తాజా మార్గదర్శకాలు విడుదల చేశారు. ఇదంతా బాగానే ఉంది. ఎవరైనా వైద్యులు ఈ నిబంధనల్ని ఉల్లంఘిస్తే ఏం జరుగుతుంది?తాజా మార్గదర్శకాల నేపథ్యంలో చట్టంలో ఏం చెబుతుంది? అన్న విషయంలోకి వెళితే.. మార్గదర్శకాల్ని ఉల్లంఘించే వైద్యులపై కఠినచర్యలు ఉండనున్నాయి. నిబంధనల్ని ఉల్లంఘించిన తీవ్రత ఆధారంగా వారి లైసెన్స్ ను మూడు నెలల నుంచి మూడేళ్ల వరకు సస్పెండ్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలకు చెక్ పడుతుందో లేదో చూడాలి.

## 'మహమ్మారి' మంతనాలు!

ఈ ఏడాది సెప్టెంబర్ 25న న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి ఉన్నత స్థాయి సమావేశం.. మహమ్మారుల నివారణ, సన్నద్ధత, ప్రతిస్పందనపై ఒక రాజకీయ ప్రకటనను చర్చించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న 'మహమ్మారి ఒప్పందం' (పాండెమిక్ అగ్రిమెంట్) చుట్టూ ఏర్పడుతున్న ప్రపంచ న్యాయ వ్యవస్థలో ఈ ప్రకటన ఒక భాగం. 2025 మేలో ప్రపంచ ఆరోగ్య సభ ఈ ఒప్పందాన్ని.. భారత్ సహా 124 సభ్యదేశాల మద్దతుతో ఆమోదించింది. అయితే ఒప్పందం సంతకాలకు, ధృవీకరణకు నోచుకోలేదు, ఎందుకంటే 'వ్యాధికారక జీవుల అందుబాటు, ప్రయోజనాల పంపిణీ' (పాథోజెన్ యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్, పీఏబీఎస్) అనుబంధంపై చర్చలు ముగియలేదు. మహమ్మారి సమయంలో అల్ప, మధ్యాదాయ దేశాలకు టీకాలు, మందులు, చికిత్సా సాధనాల్లో న్యాయమైన వాటా దక్కేలా చేయడమే ఈ వ్యవస్థ లక్ష్యం. ఈ అనుబంధం డబ్ల్యూహెచ్ఓ సభ్యదేశాల ఆమోదం పొందాకే ఒప్పందం సంతకాలకు తెరుచుకుంటుంది, 60 దేశాలు ధృవీకరించాకే అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే జరిగిన న్యూయార్క్ సమావేశం, ఏకాభిప్రాయ ప్రకటన లేకుండానే ముగిసింది. ప్రకటన పాఠాన్ని పూర్తిగా సమర్థించలేమని అమెరికా స్పష్టం చేసింది. పీఏబీఎస్ వ్యవస్థను, మహమ్మారిని ప్రకటించడంలో డబ్ల్యూహెచ్ఓ పాత్రను తన జాతీయ ప్రయోజనాలకు సవాలుగా పరిగణించింది. ఈ ఏడాది జనవరిలోనే అమెరికా డబ్ల్యూహెచ్ఓ నుంచి అధికారికంగా వైదొలిగిందన్నది గుర్తుంచుకోవాలి. అసలు మహమ్మారి ఒప్పందాన్నే సమర్థించని ఇటలీ సైతం ఈ పాఠాన్ని తిరస్కరించింది. చివరికి ముసాయిదా ప్రకటనను ఈ ఏడాది డిసెంబర్‌లో సమావేశాలు ముగిసేలోపు పరిశీలన, అవసరమైతే ఓటింగ్ కోసం సర్వసభ్య సభకే తిరిగి పంపారు.

ఈ సంక్లిష్ట వాతావరణంలో భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ ఈ సమావేశంలో భారత్ తరఫున ప్రసంగిస్తూ, మహమ్మారి సన్నద్ధత అనేది దేశీయ ఆరోగ్య వ్యవస్థలు, అభివృద్ధి ప్రణాళికలు, స్వదేశీ నిధుల్లో పాతుకుపోవాలని, అంతర్జాతీయ సహాయం ప్రతి దేశపు సొంత బాధ్యతలకు తోడ్పడేదిగా మాత్రమే ఉండాలని చెప్పారు. సమానత్వం, ప్రపంచ సంఘీభావం ఈ ప్రయత్నాలకు కేంద్ర బిందువులని కూడా నొక్కిచెప్పారు. భారత్ రెండు సూత్రాలను ముందుకు తెచ్చింది: మొదటిది, మందులు, టీకాలు, చికిత్సా సాధనాలు అందరికీ సమానంగా అందడం, డిజిటల్ మౌలిక సదుపాయాల వంటి ప్రపంచ ప్రజోపయోగ వస్తువుల సృష్టి. రెండోది, జాతీయ సార్వభౌమత్వానికి గౌరవం, అంటే ప్రపంచ విధాన చర్యలను తమ తమ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించే అధికారం సభ్యదేశాలదే అన్న వైఖరి. అదే సమయంలో, ఈ ప్రకటన ఇంకా ముగియని పీఏబీఎస్ చర్చల ఫలితాన్ని ముందే నిర్ణయించకూడదని కూడా భారత్ హెచ్చరించింది. ఈ చర్చల్లో అసలు చీలిక రేఖలు గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ మధ్యే ఉన్నాయి. ఆఫ్రికా దేశాలు, మనుషులు, జంతువులు, పర్యావరణం కలిసే చోట (ఇదే మహమ్మారి వ్యాప్తికి ప్రధాన మూలం) పర్యవేక్షణ బాధ్యతలను, తగిన నిధుల హామీ లేకుండా అంగీకరించవు. ఆ నిధులు సమకూర్చడానికి గ్లోబల్ నార్త్ సిద్ధంగా లేదు. అదేవిధంగా, సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై నిర్బంధ లక్ష్యాలను ధనిక దేశాలు ఒప్పుకోవడం లేదు. భారత్ ఈ రెండు శిబిరాల మధ్య సేతువుగా వ్యవహరించడానికి మంచి స్థితిలో ఉంది.

భారత్ ముందున్న మార్గాలు మూడు. మొదటిది, ఒప్పందంలోని సాంకేతిక అంశాలైన వన్ హెల్త్, వ్యాధి పర్యవేక్షణ, ఆరోగ్య సిబ్బంది బలోపేతం వంటి వాటిలో గ్లోబల్ సౌత్ దేశాలతో నమ్మకాన్ని పెంపొందించుకోవడం, జాతీయ సార్వభౌమత్వ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాల భాండాగారాన్ని సృష్టించుకోవడం. రెండోది, ఇప్పటికే ఉన్న ప్రపంచ రాజకీయ వేదికల్లో తన నాయకత్వ పాత్రను వినియోగించుకోవడం. ఉదాహరణకు, 2027 చివర్లో బ్రిటన్ జీ-20 అధ్యక్షతలో జరిగే 'హెచ్20' శిఖరాగ్ర సదస్సులో మహమ్మారి సన్నద్ధత ప్రధాన అజెండాల్లో ఒకటి. ఈ ఏడాది యూరోపియన్ యూనియన్ ప్రారంభించిన 'పార్టనర్స్ ఫర్ మల్టిలేటరలిజం' మరో వేదిక, ఇందులో భారత్ సహ-ప్రాయోజకుల్లో ఒకటి. మూడోది, పీఏబీఎస్ తర్వాతి దశలో గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించేలా, దేశీయ విధాన, నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం. ప్రపంచ నాయకత్వం ఎప్పుడూ దేశీయ బలాలపైనే ఆధారపడుతుంది. జీవ పదార్థాల అందుబాటు, ప్రయోజనాల పంపిణీపై భారత్ తన జాతీయ విధానాలను అత్యున్నత సమానత్వ ప్రమాణాలతో రూపొందించుకుంటేనే, అంతర్జాతీయ స్థాయిలో అదే ప్రమాణాన్ని డిమాండ్ చేయగలదు.

ఈ సమానత్వ ఆధారిత ప్రపంచ వ్యవస్థ భారత్ బాధ్యత మాత్రమే కాదు, తన స్వీయ ప్రయోజనం కూడా. భారత్ 'ప్రపంచ ఔషధశాల' -పరిమాణం ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద టీకా తయారీ వాటాల్లో ఒకటి దాని చేతిలో ఉంది. అయినప్పటికీ, భారత్ తయారుచేసే టీకాల పేటెంట్లు అంతర్జాతీయ ఔషధ సంస్థల చేతుల్లో ఉన్నాయి, ఔషధాల ముడి పదార్థాలైన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రేడియెంట్స్ కోసం మనం దిగుమతులపై ఆధారపడుతున్నాం. అధిక ప్రమాణాల రక్షణ దుస్తులు, వైద్య పరికరాల తయారీని బలోపేతం చేయడానికి కూడా గ్లోబల్ నార్త్ సాంకేతికత అవసరం. భారత ఆరోగ్య వ్యవస్థ ఖండ స్థాయిది. డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలు, ప్రయోగశాల నెట్‌వర్క్‌లు, వన్ హెల్త్ రంగాల్లో భారత్ చేపట్టిన చర్యలు ప్రపంచ ప్రజోపయోగ వస్తువులుగా విలువైనవని ఆరోగ్య కార్యదర్శి ఐరాస వేదికపై చెప్పారు. కోవిడ్ సమయంలో టీకాల పంపిణీలో ధనిక, పేద దేశాల మధ్య కనిపించిన అంతరాలను మనం మరిచిపోకూడదు. వాటిని పునరావృతం కాకుండా చూడాలంటే, పీఏబీఎస్ చర్చల్లో భారత్ క్రియాశీల పాత్ర పోషించాలి. సమతుల్యతతో కలిసి ముందుకెళ్లగలవని ఆచరణలో చూపడమే భారత్ ముందున్న అసలు పరీక్ష. ఈ చర్చల్లో జాప్యం, అమెరికా వంటి శక్తిమంతమైన దేశాల వైఖరి, ఏకాభిప్రాయ లోపంవల్ల తదుపరి మహమ్మారి ముంచుకొచ్చేలోపు ఈ వ్యవస్థ సిద్ధం కాకపోతే, నష్టం మళ్లీ పేద దేశాలే ఎక్కువగా భరించాల్సి వస్తుంది. మహమ్మారి ఒప్పందాల కోసం వేచి ఉండదు, కాబట్టి "ప్రపంచ సంఘీభావం చర్యల్లో కనిపించాలి" అని భారత్ చెప్పిన మాటలను, ముందుగా భారత్ తానే ఆచరణలో చూపించాలి!

## పనికొచ్చే పలుకు



## రోలర్ కోస్టర్ ఎందుకంత థ్రిల్లింగ్?

"సీన్ ఆఫ్.." ఇలాంటి మాట ఎప్పుడైనా అనుకున్నారా? ఇంటర్వ్యూలో రిజెక్ట్ అయ్యారు. ఇన్‌స్టాలో పెట్టిన రీల్‌కి ఇరవై వ్యూస్ కూడా రాలేదు. చిన్నగా మొదలుపెట్టిన బిజినెస్ నష్టాల్లోకి జారింది. ఇష్టపడిన వ్యక్తి "మనం ఫ్రెండ్స్‌గానే ఉందాం" అని చెప్పేశారు. అప్పుడు మనసు చెప్పే మాట ఒక్కటే: "ఇక చాలు, ఇది నాకు సెట్ కాదు". కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి: జీవితం ఒక పెద్ద రోలర్ కోస్టర్‌లాంటిది. కింద పడటం భాగమే, ఆగిపోవడం ఆప్షన్ కాదు.

రోలర్ కోస్టర్ ఎక్కినప్పుడు ఒక సీన్ గుర్తు తెచ్చుకోండి. ట్రాక్ నెమ్మదిగా పైకి వెళ్తుంది, గుండె వేగంగా కొట్టుకుంటుంది, ఆ తర్వాత ఒక్కసారిగా కిందకు దూసుకెళ్తుంది. అరుస్తారు, భయపడతారు. కానీ ఎవరైనా ఆ కిందకు వెళ్లే క్షణంలో రైడ్ దిగిపోతారా? లేదు. ఎందుకంటే, ఆ పతనం తర్వాతే అసలైన వేగం వస్తుంది, తర్వాతి ఎత్తుకు తీసుకెళ్లే శక్తి వస్తుంది. జీవితమూ అంతే. పడిపోవడం అంటే రైడ్ అయిపోయినట్టు కాదు, అది కేవలం ట్రాక్‌లో ఒక భాగం.

రీస్టార్ట్ చేయడం ఒక స్కిల్

తిరస్కరణ ఎదురైనప్పుడు మళ్లీ ప్రయత్నించడం, వ్యాపారం దెబ్బతిన్నప్పుడు మళ్లీ నిర్మించడం, మనసు విరిగినప్పుడు మళ్లీ ప్రేమించడం -ఇవన్నీ చెప్పడానికి సులువే, చేయడం కష్టం. కానీ ఇది ఒక స్కిల్. ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే, అంత సులువవుతుంది. గేమ్స్ ఆడేవాళ్లకు ఇది బాగా తెలుసు: ఒక లెవెల్‌లో ఓడిపోతే, ఎవరైనా గేమ్ డిలీట్ చేస్తారా? చేయరు, మళ్లీ ట్రై చేస్తారు, ఈసారి ఎక్కడ తప్పు జరిగిందో గుర్తు పెట్టుకుని ఆడతారు. ప్రతి "గేమ్ ఓవర్" తర్వాత మీ స్కిల్ కొంచెం పెరుగుతుంది. నిజజీవితంలోనూ అంతే: ప్రతి తిరస్కరణ, ప్రతి నష్టం మీకు ఒక కొత్త పాఠాన్ని ఇస్తాయి.

ఇది లైఫ్‌స్టయిల్‌ను ఎలా మారుస్తుంది?

ఈ ఆలోచనను అలవర్చుకుంటే, మీ రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు కనిపిస్తాయి. మొదటిది, మీరు రిస్క్ తీసుకోవడానికి భయపడరు. ఎందుకంటే, పడిపోయినా మళ్లీ లేవగలనన్న నమ్మకం ఉంటుంది కాబట్టి కొత్త ఉద్యోగాలకు అప్లై చేయడం, కొత్త ప్రాజెక్ట్ మొదలుపెట్టడం, మనసులో మాట చెప్పడం వంటి వాటికి ముందుకొస్తారు. రెండోది, ఓటమిని గుర్తింపుగా చూడరు. "నేను ఫెయిల్ అయ్యాను" బదులు, "ఈ ప్రయత్నం ఫెయిల్ అయింది" అని చూడగలుగుతారు, ఈ చిన్న తేడా మీ ఆత్మవిశ్వాసాన్ని కాపాడుతుంది. మూడోది, ఒత్తిడి తగ్గుతుంది, ఎందుకంటే ప్రతి వైఫల్యం ప్రపంచం ముగింపు కాదనే ధైర్యం మీకు ఉంటుంది. నాల్గోది, ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు మీరు వారికి మంచి తోడుగా నిలబడగలరు, ఎందుకంటే "ఇది కూడా దాటిపోతుంది" అని మీకు తెలుసు.

దీనికి పెద్ద ప్లాన్ అవసరం లేదు. తదుపరిసారి మీకు ఏదైనా రిజెక్షన్ లేదా వైఫల్యం ఎదురైతే, ఒక్క రోజు బాధపడండి, అది సహజమే. కానీ మరుసటి రోజు, "ఇందులో నేను నేర్చుకున్నది ఏంటి?" అని ఒక్క వాక్యంలో రాసుకోండి. తర్వాత చిన్న అడుగు వేయండి: మరో ఇంటర్వ్యూకు అప్లై చేయండి, మరో రీల్ పోస్ట్ చేయండి, బిజినెస్‌లో ఒక చిన్న మార్పు చేయండి. ఎంత చిన్నదైనా, కదలిక ముఖ్యం. స్నేహితులతో మీ ఓటములను పంచుకోండి, ఎందుకంటే ఇతరుల కథలు వింటే, మీరు ఒంటరివారు కాదని అర్థమవుతుంది.

రోలర్ కోస్టర్‌లో ఎత్తుపల్లాలు ఉండటమే దాన్ని నిజమైన రైడ్‌గా మారుస్తుంది. నేరుగా వెళ్లే ట్రాక్ ఎవరికీ థ్రిల్ ఇవ్వదు. జీవితమూ అంతే. కాబట్టి కింద పడినప్పుడు సిగ్గు పడకండి, ఆగిపోకండి. కాసేపు ఊపిరి పీల్చుకోండి, ఆ తర్వాత మళ్లీ లేచి, మళ్లీ ప్రయత్నించండి, మళ్లీ నిర్మించండి, మళ్లీ ప్రేమించండి. ఎందుకంటే, ఈ రైడ్‌లో గెలిచేది ఎప్పుడూ పడని వాడు కాదు, ప్రతిసారీ లేచేవాడే!

# ముంచుకొస్తున్న ఆకలి ముప్పు!



"ప్రపంచం నాలుగు 'ఎఫ్'ల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆహారం (ఫుడ్), ఎరువులు (ఫర్టిలైజర్), ఇంధనం (ఫ్యూయల్), ఆర్థిక వనరులు (ఫైనాన్స్)" భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ నెలలో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా, తర్వాత న్యూయార్క్‌లోని ఆసియా సొసైటీ కార్యక్రమంలో ఈ మాటలను పదేపదే చెప్పారు. ధాన్యం రవాణాకు అడ్డంకులు, ఎరువుల తీవ్ర కొరత, బలపడుతున్న 'సూపర్ ఎల్ నినో' కలిసి రాబోయే నెలల్లో ఒక పెద్ద ఆహార సంక్షోభానికి దారితీయొచ్చని హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-గల్ఫ్ ఘర్షణ కేవలం ఆ ప్రాంతాలకే పరిమితం కాకుండా, ఇంధనం, ధాన్యం, ఎరువులు, ఆర్థిక వనరుల సరఫరాలను ప్రపంచమంతటా ఒత్తిడికి గురిచేస్తున్నాయన్నది జైశంకర్ విశ్లేషణ. ఇది కేవలం దౌత్యవేత్త మాటలే కాదు, గణాంకాలూ ఇదే దిశను చూపుతున్నాయి. ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ అక్టోబర్ 2న విడుదల చేసిన నివేదిక ప్రకారం, ప్రపంచ ఆహార ధరల సూచీ సెప్టెంబర్‌లో 136 పాయింట్లకు చేరి, వరుసగా మూడో నెలా పెరిగింది. ఇది 2022 నవంబర్ తర్వాత అత్యధిక స్థాయి, ఏడాది క్రితంతో పోలిస్తే 5.8 శాతం ఎక్కువ. ఇందులో ధాన్యాల సూచీ ఒక్క నెలలోనే 5.1 శాతం, ఏడాదిలో 17.2 శాతం పెరిగింది. గోధుమ ధరలు 6.3 శాతం పెరిగి 2023 ఆగస్టు తర్వాత గరిష్ఠస్థాయికి చేరగా, మొక్కజొన్న ధరలు మూడేళ్లకు పైగా కాలంలో అత్యధిక స్థాయికి చేరాయి. నల్ల సముద్ర ప్రాంతంలో రవాణా అవాంతరాలు, హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలపై అనిశ్చితి, అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం ఈ పెరుగుదలకు కారణాలుగా ఎఫ్ఏఓ పేర్కొంది.

అయితే, ఈ పరిస్థితిని సరైన నిష్పత్తిలో అర్థం చేసుకోవడం ముఖ్యం. ప్రపంచంలో ఇప్పటికిప్పుడు ఆహార కొరత ఏర్పడిందని చెప్పడం సరికాదు. ఎఫ్ఏఓ అంచనా ప్రకారం 2026లో ప్రపంచ ధాన్యం ఉత్పత్తి 297.9 కోట్ల టన్నులు -గత ఏడాది రికార్డు స్థాయికంటే 2.1 శాతం తక్కువ అయినా, చరిత్రలో రెండో అతిపెద్ద పంట అది. ధాన్యం నిల్వలు సాధారణంగా స్థిరంగానే ఉన్నాయి. ఇంకా, ఎరువుల విషయంలో కొంత ఊరటనిచ్చే సంకేతాలూ ఉన్నాయి: ఏప్రిల్‌లో టన్నుకు 935 నుంచి 959 డాలర్లు పలికిన యూరియాను, భారత్ తాజా టెండర్‌లో టన్నుకు 390 డాలర్లకే కొనుగోలు చేయగలిగింది. చైనా ఎగుమతి మార్కెట్‌లోకి తిరిగి రావడం, హర్మూజ్ చర్చల్లో పురోగతి సంకేతాలు ఇందుకు కారణమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అంటే, ఇది నిల్వలు అడుగంటిన సంక్షోభం కాదు, ఇది రవాణా, ధరలు, చెల్లింపు సామర్థ్యానికి సంబంధించిన సంక్షోభం. కానీ ఈ తేడా ఎంత ముఖ్యమైనదో అంతే ప్రమాదకరమైనది కూడా. ఆహారం ప్రపంచంలో ఎక్కడో ఉన్నా, అది అవసరమైనవారికి అందకపోతే, లేదా కొనలేనంత ఖరీదైతే, ఫలితం ఆకలే! ఇదే 'ఫోర్ ఎఫ్' ఉచ్చు: ఇంధనం ఖరీదైతే సరకు రవాణా ఖర్చు పెరుగుతుంది. ఎరువులు ఖరీదైతే లేదా కొరత అయితే వచ్చే పంట దిగుబడి తగ్గుతుంది. ఆర్థిక వనరులు కొరవడితే పేద దేశాలు ఆహారాన్ని దిగుమతి చేసుకోలేవు. ఈ నాలుగూ ఒకదాన్నొకటి మరింత తీవ్రం చేస్తాయి. హర్మూజ్ జలసంధి సాధారణంగా అంతర్జాతీయంగా వ్యాపారమయ్యే ఎరువుల్లో సుమారు 30 శాతాన్ని, పర్షియన్ గల్ఫ్ ప్రాంతం ప్రపంచ యూరియా వాణిజ్యంలో మూడోవంతు అందిస్తున్నాయి, కాబట్టి అక్కడ అంతరాయం కలిగితే ప్రభావం ప్రపంచమంతటా పొలాల్లో కనిపిస్తుంది. మరోవైపు, రష్యా ప్రపంచంలోనే అతిపెద్ద గోధుమ ఎగుమతిదారు కావడంతో, ఆ దేశ ఎగుమతి మౌలిక సదుపాయాలకు ఎలాంటి అంతరాయం కలిగినా అంతర్జాతీయ కొనుగోలుదారులు తీవ్రంగా ప్రభావితమవుతారు. ఈ ఒత్తిడిని ఎక్కువగా భరించేది, ఆహార దిగుమతులపై ఆధారపడిన అల్పాదాయ దేశాలు, అప్పుల భారంతో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలే. వీటికి ఒక షాక్‌ను తట్టుకునే సామర్థ్యం అప్పటికే తక్కువగా ఉంది, ఇప్పుడు ఒకేసారి నాలుగు షాక్‌లు తగులుతున్నాయి.

ఈ సంక్షోభంలో భారత్ పాత్ర, బాధ్యత రెండూ కీలకమైనవి. జైశంకర్ హెచ్చరికను భారత్ కేవలం ప్రపంచం కోసం చేసిన హెచ్చరికగా కాక, తన స్వీయ హెచ్చరికగా కూడా తీసుకోవాలి. ఎందుకంటే మన పరిస్థితి అంత సురక్షితంగా లేదు. ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే 13 శాతం తక్కువతో ముగిశాయి. 2015 తర్వాత ఇది అత్యంత తీవ్రమైన లోటు. కర్ణాటక, మహారాష్ట్రల్లో వందల తాలూకాల్లో కరవు ప్రకటించారు. పైగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ ఎల్ నినో మరింత బలపడి, దేశంలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఇది రబీ పంటలకు కీలకమైన నేల తేమను, జలాశయాల నిల్వలను ప్రమాదంలో పడేస్తుంది. ఎల్ నినో సంవత్సరాల్లో బియ్యం దిగుబడి సాధారణంగా 1 నుంచి 1.5 శాతం తగ్గుతుందని ఎఫ్ఏఓ గుర్తుచేసింది. ప్రపంచ చక్కెర ధరలు పెరగడానికి భారత్‌లో పంట అవకాశాలపై ఆందోళన కూడా ఒక కారణమని ఎఫ్ఏఓ పేర్కొంది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు, కాబట్టి మన విధాన నిర్ణయాలు ప్రపంచ ధరలను ప్రభావితం చేస్తాయి. 2023లో బియ్యం ఎగుమతులపై విధించిన ఆంక్షలు అంతర్జాతీయ మార్కెట్లలో ఎంత కలకలం రేపాయో మనకు తెలుసు. ఎరువుల విషయంలోనూ భారత్ దిగుమతులపై గణనీయంగా ఆధారపడుతుంది, కాబట్టి ప్రపంచ కొరత మన రబీ సీజన్‌పై నేరుగా ప్రభావం చూపగలదు. ఈ సందర్భంలో ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు స్పష్టమే. మొదటిది, రబీ సీజన్‌కు అవసరమైన ఎరువుల నిల్వలను ముందే సమకూర్చుకోవడం, ధరలు తగ్గిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని దిగుమతి ఒప్పందాలు కుదుర్చుకోవడం. రెండోది, ఆహార నిల్వలు, ఉచిత ధాన్యం వంటి సామాజిక భద్రతా పథకాలకు అవసరమైన ధాన్యాన్ని కాపాడుకుంటూ, ఎగుమతి విధానాలను జాగ్రత్తగా నిర్వహించడం, అదే సమయంలో అనవసరమైన ఆంక్షలతో అంతర్జాతీయ మార్కెట్లను అస్థిరపరచకుండా చూడటం. మూడోది, వర్షపాత లోటు ప్రభావిత ప్రాంతాల రైతులకు సకాలంలో పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూడటం, చిన్న, మధ్య తరహా నీటి వనరులను నింపడం. నాల్గోది, ఆహార ధరల పెరుగుదల ద్రవ్యోల్బణంలోకి వ్యాపించకుండా, సామాన్యుడి వంటింటి ఖర్చుపై భారం పడకుండా మార్కెట్ పర్యవేక్షణ బలోపేతం చేయడం. ఇదే సమయంలో, ప్రపంచ వేదికపై గ్లోబల్ సౌత్ గళంగా భారత్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ముఖ్యమైనవే: నల్ల సముద్రం ధాన్యం కారిడార్, హర్మూజ్ మార్గం వంటి కీలక రవాణా మార్గాల భద్రత కోసం ఒత్తిడి తేవడం, పేద దేశాలకు ఆహారం, ఎరువులు అందేలా సహకారం పెంచడం, తన సొంత అనుభవాలను పంచుకోవడం. సంక్షోభాలు తరచూ అకస్మాత్తుగా విరుచుకుపడవు, అవి సంకేతాలు ఇస్తూనే వస్తాయి. ఇప్పుడు ఆ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి: ధరలు పెరుగుతున్నాయి, రవాణా మార్గాలు అస్థిరంగా ఉన్నాయి. వాతావరణం ప్రతికూలంగా మారుతోంది. వీటిని విస్మరించి, సంక్షోభం పూర్తిగా ముంచుకొచ్చాకే మేల్కొంటే, ఆ మూల్యం ఆకలితో, ధరల మంటతో, పేదవాడి కంచంలో చెల్లించాల్సి వస్తుంది. అందుకే, ఇప్పుడే ప్రణాళిక వేసుకోవడం, సహకారంతో ముందుకెళ్లడం, ఆహార భద్రతను జాతీయ ప్రాధాన్యతగా చూడటం అత్యవసరం. ■



ఒక కుర్రాడు ఏడాదిపాటు రోజూ రెండు గంటలు ఎక్సెల్ నేర్చుకుని, తాను నేర్చుకున్నది చిన్న వీడియోలుగా పోస్ట్ చేస్తూ వచ్చాడు. మొదట పదిమంది కూడా చూడలేదు, కానీ ఏడాది చివరికి ఆ వీడియోలే అతనికి ఫ్రీలాన్స్ క్లయింట్లను, కొత్త ఉద్యోగాన్ని తెచ్చిపెట్టాయి. పదేళ్లు నేర్చుకునే ఓపిక అందరికీ ఉండదు, కానీ ఒక్క ఏడాది కచ్చితంగా అందరికీ సాధ్యమే. ఇప్పుడు ఆ ఒక్క ఏడాదిని ఇచ్చే వారే, రేపటి సంవత్సరాలను తమ చేతుల్లోకి తీసుకుంటారు. సరైన ఫలితం వచ్చే వరకు ప్రయత్నిస్తూనే ఉండండి. ఈ ఒక్క ఏడాది పట్టుదల మీ జీవితాన్నే మార్చేస్తుంది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

### సూట్‌కేసులో మొసలి తల



మియామీ నుంచి ఇస్తాంబుల్ మీదుగా ఇటలీలోని టురిన్ విమానాశ్రయంలో దిగిన ఒక ప్రయాణికుడు, బ్యాగులో ఏకంగా ఎండబెట్టిన మొసలి తలను కాగితంలో చుట్టి తీసుకొచ్చాడు! తనిఖీల్లో అది బయటపడగానే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రక్షిత జాతికి చెందిన జీవి అవశేషాన్ని, అవసరమైన సర్టిఫికెట్ లేదా లైసెన్స్ లేకుండా దిగుమతి చేసినందుకు 'గార్డియా డి ఫినాంజా' అతడిపై ఫిర్యాదు నమోదు చేసింది. దోషిగా తేలితే జైలు శిక్ష కూడా పడవచ్చు. సావనీర్‌గా ఏదైనా తీసుకెళ్లాలనుకుంటే చిన్న బొమ్మ చాలు, మొసలి తల అయితే 'పెద్ద నోరు' తెరిచి చట్టమే మింగేస్తుంది!

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు



- క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
- మానవ పరమైన తప్పిదాలకు చెక్
- వైద్యుల పని సులభతరం
- దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
- రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
- వేగంగా నూతన ఔషధాల పరిశోధన





మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది. రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

## ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

## టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

## నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

## వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.





# సంజూకి మరో ఛాన్స్ ఇస్తారా?

## మయాంక్ సంగతేంటి?.. రేపు వెస్టిండీస్‌తో భారత్ రెండో టీ20



తొలి టీ20లో వెస్టిండీస్ పై అదరగొట్టిన భారత్.. అదే జోరులో సిరీస్ లో 2-0తో ముందంజ వేయాలని చూస్తోంది. మరోవైపు తొలి మ్యాచ్‌లో భారీ ఓటమి ఎదురైన వెస్టిండీస్ ఎలాగైనా పుంజుకుని సిరీస్‌ను సమం చేయాలని పట్టుదలగా ఉంది. అయితే రాంచీలో శుక్రవారం జరిగే రెండో టీ20కి ముందు ఫలితం కంటే ఎక్కువగా ఆసక్తి రేపుతున్నది భారత జట్టు ఎంపికే. సంజూ శాంసన్ కొనసాగుతాడా? వైభవ్ సూర్యవంశీకి అవకాశం వస్తుందా? తొలి మ్యాచ్‌లో భారీగా పరుగులు ఇచ్చిన మయాంక్ యాదవ్‌కు మరో ఛాన్స్ ఇస్తారా? ఈ ప్రశ్నలకు రేపు సమాధానం దొరకనుంది. లక్నోలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వెస్టిండీస్ 171 పరుగులు చేయగా.. భారత్ కేవలం 14.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 43 బంతుల్లోనే అజేయంగా 102 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి 137 పరుగుల అజేయ భాగస్వామ్యంతో భారత్‌కు సునాయాస విజయాన్ని అందించాడు.

**సంజూ స్థానంపై ఉత్కంఠ**

తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ 11 పరుగులకే వెనుదిరిగాడు. అంతకుముందు అతడి చివరి నాలుగు టీ20 ఇన్నింగ్స్‌లు 9, 7, 2, 11 పరుగులుగా ఉన్నాయి. దీంతో ఓపెనింగ్ స్థానంపై చర్చ మొదలైంది. జట్టులో వైభవ్ సూర్యవంశీ రూపంలో దూకుడైన మరో ఓపెనర్ ఉన్నాడు.పవర్‌ప్లేలోనే బౌలర్లపై విరుచుకుపడే సామర్థ్యం వైభవ్‌కు ఉంది. అందుకే అతడిని తుది జట్టులోకి తీసుకుంటే భారత్ ఓపెనింగ్ కూర్పులో మార్పు చేసే అవకాశం ఉంటుంది. అయితే ఒక్క మ్యాచ్‌లో విఫలమైనందుకు సంజూను పక్కన పెడతారా? లేక అనుభవం ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్‌కు మరో అవకాశం ఇస్తారా? అన్నదే అసలు ఉత్కంఠ.

**మయాంక్‌కు మరో అవకాశం?**

బౌలింగ్‌లోనూ భారత్‌కు ఒక ప్రశ్న ఎదురవుతోంది. తొలి టీ20లో మయాంక్ యాదవ్ తన మొదటి ఓవర్లోనే 16 పరుగులు ఇచ్చాడు. మొత్తంగా కూడా అతడి బౌలింగ్‌లో పరుగుల వరద పారింది. అయితే రూథర్‌ఫోర్డ్‌ను ఔట్ చేసి ఒక వికెట్ సాధించాడు.
మరోవైపు అరంగేట్ర మ్యాచ్‌లో నమన్ ధీర్ 3 వికెట్లతో అదరగొట్టాడు. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు. దీంతో స్పిన్ విభాగంపై భారత్‌కు పెద్దగా ఆందోళన కనిపించడం లేదు. పేస్ కూర్పులోనే మార్పు చేసే అవకాశం ఉంది.అయితే మయాంక్‌ను వెంటనే తప్పించకుండా మరో అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం కూడా ఉంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రయోగాలకు అవకాశం ఉన్నప్పటికీ.. సిరీస్ ఆధిక్యాన్ని 2-0కి పెంచుకోవడం కూడా భారత్‌కు ముఖ్యమే.

**శ్రేయస్ ఫామ్.. భారత్‌కు పెద్ద బలం**

తొలి మ్యాచ్‌కు ముందు శ్రేయస్ అయ్యర్ ఫామ్‌పై ప్రశ్నలు తలెత్తాయి. కానీ కెప్టెన్ తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. 43 బంతుల్లో 102 పరుగులతో టీ20ల్లో తొలి శతకాన్ని నమోదు చేశాడు. దీంతో భారత మిడిలార్డర్‌కు భారీ బలం వచ్చింది.
తొలి మ్యాచ్‌లో 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను అయ్యర్, ఇషాన్ కిషన్ కలిసి గట్టెక్కించారు. ఇప్పుడు వెస్టిండీస్ బౌలర్లు అయ్యర్‌ను ఎలా అడ్డుకుంటారన్నది కూడా మ్యాచ్‌లో కీలక అంశంగా మారనుంది.

**వెస్టిండీస్ ఏం చేస్తుంది?**

తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ పవర్‌ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. తర్వాత షాయ్ హోప్ 52, రూథర్‌ఫోర్డ్ 56 పరుగులతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. కానీ చివరికి 171 పరుగులకే ఆలౌటైంది. భారత్ బ్యాటింగ్ బలం ముందు ఈ స్కోరు సరిపోలేదు.
రాంచీలో పరిస్థితులను ఉపయోగించుకుని భారత్‌పై ఒత్తిడి పెంచాలని కరీబియన్ జట్టు చూస్తోంది. ముఖ్యంగా భారత ఓపెనర్లను తొందరగా ఔట్ చేయడం, అయ్యర్‌కు పరుగులు చేయకుండా కట్టడి చేయడం వెస్టిండీస్ వ్యూహంలో కీలకం కానుంది.

**రాంచీలో ఛేజింగ్‌కు పైచేయి**

రాంచీ జేఎస్‌సీఏ స్టేడియంలో ఇప్పటివరకు ఏడు టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో నాలుగు మ్యాచ్‌ల్లో రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టే గెలిచింది. మూడు మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజయం సాధించింది. ఇక్కడ తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 138 పరుగులుగా ఉంది.అయితే భారీ స్కోర్లకు కూడా ఈ మైదానం వేదికైంది. శ్రీలంకపై భారత్ 196/6 చేయడం ఇక్కడ అత్యధిక టీ20 స్కోరు. న్యూజిలాండ్‌పై భారత్ 155 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించడం ఇక్కడ అత్యధిక విజయవంతమైన ఛేజ్.

# భువీ రీఎంట్రీ వెనుక అసలు కారణం ఇదే!.. అగార్కర్ ఎగ్జిట్, బుమ్రా లేకపోవడమేనా?



భారత క్రికెట్ జట్టులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సుమారు నాలుగేళ్లకు పైగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్న సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అద్భుత రీఎంట్రీ ఇచ్చారు. అక్టోబర్ 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్న న్యూజిలాండ్ టీ20 టూర్ కోసం ఎంపిక చేసిన జట్టులో భువీకి చోటు దక్కింది. అయితే, చీఫ్ సెలక్టర్ పదవి నుంచి అజిత్ అగార్కర్ తప్పుకోవడం వల్లే భువనేశ్వర్ రీఎంట్రీ సులువైనట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**కొత్త సెలెక్టర్ల నిర్ణయం:**

జూలై 2023లో అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, సీనియర్ ప్లేయర్స్ ని పక్కనపెట్టి భవిష్యత్తు కోసం యువ ఆటగాళ్లతో ముందుకు వెళ్లాలనే విధానాన్ని అనుసరించారు. 2022 టీ20 ప్రపంచకప్ తర్వాత భువనేశ్వర్ ను కూడా సెలెక్టర్లు పక్కనపెట్టారు. అప్పుడు పరిస్థితి ఏంటో నాకు తెలుసు, అందుకే దాన్ని మనసారా అంగీకరించానని భువీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. అయితే, అగార్కర్ పదవీకాలం ముగిసిన తర్వాత.. తాత్కాలిక చీఫ్ సెలక్టర్ ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వంలో తొలి జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో భువీ జట్టులోకి మళ్లీ పిలుపునిచ్చారు.

**ఐపీఎల్‌లో అదరగొట్టిన భువీ:**

టీమిండియాలో చోటు కోల్పోయినప్పటికీ, ఐపీఎల్‌లో భువనేశ్వర్ కుమార్ తన ప్రదర్శనతో అదరగొట్టాడు. 2023 నుంచి ఇప్పటి వరకు ఐపీఎల్‌లో అత్యధికంగా 72 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా భువీ నిలిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) తరఫున గత రెండు సీజన్లలో అద్భుతంగా రాణించి 30 మ్యాచ్‌లలో 45 వికెట్లు తీసి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా 2026 సీజన్‌లో కేవలం ఒక వికెట్ తేడాతో పర్పుల్ క్యాప్ కోల్పోయిన భువీ, ఏకంగా 28 వికెట్లు పడగొట్టి పవర్‌ప్లేలో తన స్వింగ్, సీమ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాడు.

**న్యూజిలాండ్ టూర్ షెడ్యూల్:**

ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్‌లో రెస్ట్ ఇవ్వడంతో, భువనేశ్వర్ కుమార్ అనుభవం భారత్‌కు ఎంతో ప్లస్ కానుంది. మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ లాంటి యువ పేసర్లను 2028 ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్ కోసం సిద్ధం చేయడంలో భువీ మార్గదర్శకత్వం కీలకం కానుంది. అక్టోబర్ 22 నుంచి నవంబర్ 1 మధ్య న్యూజిలాండ్‌తో భారత్ 5 టీ20ల సిరీస్ ఆడనుంది. తొలి రెండు టీడీఐలు క్రైస్ట్‌చర్చ్ (అక్టోబర్ 22, 24), మూడోది వెల్లింగ్టన్ (అక్టోబర్ 27), ఆ తర్వాత ఆక్లాండ్ (అక్టోబర్ 30), హమిల్టన్ (నవంబర్ 1) వేదికల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. టీ20ల తర్వాత ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్, రెండు టెస్టుల సిరీస్ కూడా జరగనున్నాయి.

# పాక్ సూపర్ లీగ్ 12వ సీజన్ షెడ్యూార్ ఫిక్స్: మార్చి 18 నుంచి మే 2 వరకు టోర్నీ.. జరిగే మార్పులు ఇవే!





క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే పాకిస్థాన్ సూపర్ లీగ్ తదుపరి సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఖరారైంది. పీఎస్ఎల్ 12వ ఎడిషన్ వచ్చే ఏడాది మార్చి 18 నుంచి మే 2 వరకు జరగనుంది. వరుసగా రెండో సీజన్‌గా ఈ టోర్నీ ఎనిమిది జట్లతో కూడిన విస్తరించిన ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 1న లండన్‌లో జరిగిన పీఎస్ఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఈ తేదీలను ఫిక్స్ చేశారు. ఎనిమిది ఫ్రాంచైజీల యజమానులు, ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పీఎస్ఎల్ 11 నుంచి ఎనిమిది జట్ల ఫార్మాట్‌ను ప్రవేశపెట్టగా, అదే సమయంలో డ్రాఫ్ట్ సిస్టమ్‌కు స్వస్తి పలికి తొలిసారిగా ప్లేయర్స్ ఆక్షన్ (వేలం) విధానాన్ని తీసుకొచ్చారు.గడ్డఫీ స్టేడియంలో జరిగిన గత సీజన్ ఫైనల్‌లో పెషావర్ జల్మీ జట్టు.. హైదరాబాద్ కింగ్స్‌మెన్‌ను ఓడించి తొమ్మిదేళ్ల నిరీక్షకు తెరదించుతూ టైటిల్ కైవసం చేసుకుంది.

**త్వరలోనే ప్లేయర్స్ ఆక్షన్:**

పీఎస్ఎల్ 12 షెడ్యూల్ ప్రకటన వెలువడటంతో.. ఇక డైరెక్ట్ సైనింగ్స్, రిటెన్షన్ ప్రకటనలు, ట్రేడ్ విండో, ఆటగాళ్ల వేలం లాంటి కీలక కార్యక్రమాలకు త్వరలోనే తెరలేవనుంది. ఈ సందర్భంగా పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీమాట్లాడుతూ.. పీఎస్ఎల్ 11 ఈ లీగ్ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది. రికార్డు స్థాయి జనసందోహం, బ్రాడ్‌కాస్ట్‌లతో టోర్నీ అదరగొట్టింది. పీఎస్ఎల్ 12 అత్యున్నత ఉన్నత ప్రమాణాలతో కొనసాగుతుందని పేర్కొన్నారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

# రెట్టించిన ఉత్సాహంతో నటసింహం బరిలోకి!





గాయం నుంచి కోలుకున్న నందమూరి బాలకృష్ణ రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ షూటింగ్ బరిలోకి దిగారు. ఇటీవల చేతికి గాయం కావడం .. శస్త్రచికిత్స జరగడంతో వైద్యుల సలహా మేరకు కొంతకాలం పాటు ఆయన విశ్రాంతి తీసుకుని సినిమా షూటింగ్‌లకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. బాలయ్య కోలుకోవడంతో ఆయన అభిమానులతో పాటు చిత్ర పరిశ్రమ కూడా ఎంతో ఉపశమనం పొందింది. తాజాగా పూర్తి ఆరోగ్యంతో సరికొత్త శక్తితో ఆయన తాజా క్రేజీ ప్రాజెక్ట్ -దాదా- షూటింగ్‌లో అడుగుపెట్టడంతో సెట్స్‌లో సందడి నెలకొంది.
దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ నూతన షెడ్యూల్ తాజాగా కర్ణాటకలోని మైసూర్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభమైంది. గాయం కారణంగా నిలిచిపోయిన ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణ నేరుగా పాల్గొనడంతో చిత్ర బృందం పనులను మరింత వేగవంతం చేసింది. మైసూర్‌లోని ప్రముఖ రాజభవనాలు, చారిత్రక ప్రదేశాల నేపథ్యంలో బాలయ్యపై కొన్ని కీలకమైన సన్నివేశాలను, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు చిత్ర వర్గాల నుంచి అందుతోన్న సమాచారం.
ఈ సినిమాలో బాలకృష్ణ రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారని సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన ఎమోషనల్ డ్రామా మేళవించి దర్శకుడు గోపీ ఈ కథను తీర్చిదిద్దుతున్నారు. బాలయ్య శైలికి సరిపోయే పవర్‌ఫుల్ డైలాగ్స్, హై-వోల్టేజ్ ఫైట్ సీన్స్ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. మైసూర్ షెడ్యూల్‌లో బాలకృష్ణతో పాటు ఇతర ప్రధాన నటీనటులు కూడా పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.గాయం నుంచి కోలుకున్న వెంటనే ఎలాంటి విరామం లేకుండా మైసూర్ షెడ్యూల్‌లో పాల్గొనడం బాలకృష్ణ డెడికేషన్‌కు అద్దం పడుతోంది. నటన పట్ల ఆయనకున్న అంకితభావం చూసి యూనిట్ సభ్యులు, కో-స్టార్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా జాగ్రత్తలు పాటిస్తూనే, సెట్స్‌లో బాలయ్య చూపించే ఉత్సాహం చిత్ర యూనిట్ లో నూతన ఉత్తేజాన్ని నింపిందని దర్శక,నిర్మాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, చిన్న గ్లింప్స్‌కు నందమూరి అభిమానుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమా డిసెంబర్ లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. జనవరిలో పోటా పోటీగా రిలీజ్ అవ్వడం కంటే ? సులువైన తేదీల్లోనే రిలీజ్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు కనిపిస్తోంది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965